వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఏప్రిల్ 14, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

మంత్రి పొన్నం ప్రభాకర్ దీక్ష నేడు..

కరీంనగర్: పదేళ్ల విభజన హామీల అమలు నిర్లక్ష్యంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం దీక్ష చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో పొన్నం దీక్ష చేయనున్నారు. కాగా మరో ఆరు రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయి నామినేషన్ల ఘట్టం ప్రారంభం కానుండగా జిల్లాలో రాజకీయ వేడి రాజుకుంటున్నది. రెండు రోజులుగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మాటల తూటాలు పేలుతున్నాయి. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తిచేసుకున్నా విభజన హామీలను విస్మరించిందని, దానికి నిరసనగా ఈరోజు కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో దీక్ష చేపడతానని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో బీజేపీ కూడా ఆయనకు దీటుగా సమాధానం చెప్పేందుకు సిద్ధం కావడం రాజకీయ కలకలాన్ని సృష్టిస్తున్నది.

'హెల్త్ డ్రింక్స్' నుంచి.. బోర్న్‌విటా ఔట్!

ఆ తరహా ఇతర ఉత్పత్తులు, డ్రింక్స్, బేవరేజెస్‌ను కూడా తొలగించాల్సిందే

ఈ-కామర్స్ సంస్థలకు కేంద్రం ఆదేశం

బాలల కమిషన్ సిఫారసులతో నిర్ణయం

బోర్న్‌విటాలో అధిక చక్కెర స్థాయిలు!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: కేంద్ర ప్రభుత్వం బోర్న్‌విటాకు, ఆ తరహా ఉత్పత్తులకు ఝలక్ ఇచ్చింది. వాటిని ఆరోగ్య పానీయాల (హెల్త్ డ్రింక్స్) విభాగం నుంచి తొలగించాలని ఈ-కామర్స్ సంస్థలను ఆదేశించింది. బోర్నవిటాలో సగానికి సగం చక్కెరే ఉంటోందని ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఆహార భద్రత, ప్రమాణాల (ఎఫ్ఎసఎస్) చట్టం-2006 'హెల్త్ డ్రింక్' అని దేన్నీ నిర్వచించలేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. అలాగే భారత ఎఫ్ఎసఎస్ ప్రాధికార సంస్థ కానీ, బోర్న్‌విటా, క్యాడ్బరీతో పాటు పలు ప్రముఖ బ్రాండ్ల యాజమాన్య సంస్థ 'మాండెలెజ్ ఇండియా' కానీ సమర్పించిన నిబంధనల్లోనూ 'హెల్త్ డ్రింక్'కు నిర్వచనం లేదని తెలిపింది. ఈ విషయం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్సీపీసీఆర్) నిర్వహించిన విచారణలో నిర్ధారణ అయిందని పేర్కొంది. దాని సిఫారసు ప్రకారం నిర్ణయం తీసుకున్న కేంద్రం... అన్ని ఈ-కామర్స్ సంస్థలు తమ పోర్టళ్లలో బోర్నవిటా సహా ఇతర

- మిగతా 2వ పేజీలో

సర్కారు మెడలు వంచేది ముమ్మాటికీ గులాబీ దళమే: కేసీఆర్

చేవెళ్ల నుంచి కేసీఆర్ యుద్ధభేరి

హామీలను ఎగవేస్తున్న కాంగ్రెస్ పనిపట్టండి

లోక్‌సభ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో కొట్టండి

రాష్ట్రానికి మేలుచేయని బీజేపీకి ఓటెందుకెయ్యాలె?

రెండు పార్టీలకు సురుకుపెట్టాల్సిందే: కేసీఆర్

ప్రజాసంక్షేమంపై కాంగ్రెస్ సర్కారుకు చిత్తశుద్ధి లేదు

అందుకే పదేండ్ల నాటి కష్టాలు మళ్లీ మొదలైనయ్

చేవెళ్లలో కాసాని గెలుపు ఇప్పటికే ఖాయమైంది

ప్రజాఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 13: 'తెలంగాణ ప్రజలు, రైతుల చేతుల్లో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ఎందుకు పడాలి? అందుకే ప్రజల చేతుల్లో కాంగ్రెస్ మెడలు వంచి పనులు చేయించే అంకుశం కావాలి. అంటే కచ్చితంగా తెలంగాణలోని అన్ని ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శనివారం ఆయన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వేదికగా ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపును కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఆ ప్రసంగం కేసీఆర్ మాటల్లోనే.. 'రాజకీయాలు, ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అంటే ధీమా, ధైర్యం. మా ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుంటుంది అన్న విశ్వాసం ఉండాలి. ఎక్కడైనా ప్రభుత్వం నుంచి ప్రజలు దీన్నే ఆశిస్తారు. యావత్తు రాష్ట్ర ప్రజానీకానికి ప్రభుత్వంపై ఆత్మవిశ్వాసం ఉండాలి. మమ్మల్ని ఆదుకునే ప్రభుత్వం ఉందన్న గౌరవమైన భావం ప్రజల్లో ఉండాలి. ఎన్నికలప్పుడే చాలా సభల్లో ఓటు వేసే ముందు చాలా జాగ్రత్తగా ఆలోచించాలని, ఏ మాత్రం పొరపాటు జరిగినా దెబ్బతగులుతుందని చెప్పిన. కాంగ్రెస్ ఇచ్చిన అంతులేని హామీలు, ప్రలోభాలకు గురవటంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఐదో నెల గడుస్తున్నది. ఏ ఒక్క విషయంలోనూ చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణ కనిపిస్తలేదు. ఉన్న వసతులు,

- మిగతా 2వ పేజీలో

కేంద్రంలో కాంగ్రెస్సే!

ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది మా పార్టీనే

బీఆర్ఎస్ ఉనికి చాటే పరిస్థితి కూడా లేదు: రేవంత్‌రెడ్డి

ముఖ్యమంత్రి సమక్షంలో జోరుగా పార్టీలోకి చేరికలు

బీజేపీ నేతలు పులిమామిడి రాజు, జలంధర్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి

మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బీఆర్ఎస్ నేత ముద్దగోని..

'ఘట్‌కేసర్' చైర్‌పర్సన్ పావని, మరో కౌన్సిలర్ సైతం

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రాబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కనీసం ఉనికిని చాటుకునే పరిస్థితి కూడా లేదని వ్యాఖ్యానించారు. శనివారం సీఎం సమక్షంలో కాంగ్రెసలోకి ప్రతిపక్ష పార్టీల నుంచి జోరుగా చేరికలు కొనసాగాయి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులైన అన్ని వర్గాల వారు పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీనిచ్చారు. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జలంధర్‌రెడ్డి, ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి పులిమామిడి రాజు వేర్వేరుగా సీఎం సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెసలో చేరారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జలంధర్‌రెడ్డి పార్టీలో చేరగా.. మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, మెదక్ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో పులిమామిడి రాజు చేరారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి కాంగ్రెసలో చేరారు. సీఎం నివాసంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ కూడా సీఎం సమక్షంలో కాంగ్రెసలో చేరారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్, గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమత గుప్తా కూడా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ కండువా కప్పి కాంగ్రెసలోకి ఆహ్వానించారు. ఇటు బీఆర్ఎసకు చెందిన ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతితో కలిసి కాంగ్రెసలో చేరారు. పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు

- మిగతా 2వ పేజీలో

శరత్ రూ.14 కోట్లు ఎందుకిచ్చారు?

ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.25 కోట్లు ఇవ్వమని మీరు బెదిరించారా?

వ్యాపారం చేయలేవని భయపెట్టారా?

జాగృతికి 80 లక్షల ఫండ్ మాటేంటి?

కవితకు 5 గంటలు సీబీఐ ప్రశ్నలు

సాక్ష్యాలను చూపిన దర్యాప్తు సంస్థ

జవాబులు దాటవేసిన ఎమ్మెల్సీ కవిత

అప్రూవర్ల వాంగ్మూలాలతో దర్యాప్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 : ఢిల్లీ మద్యం కుంభకోణం కుట్రదారులలో ఎమ్మెల్సీ కవితే ప్రధాన సూత్రధారి, పాత్రధారి అని నిరూపించేలా సీబీఐ విచారణ జరుగుతోంది. మద్యం విధానం రూపకల్పన, ఇతరులను బెదిరించడంతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీకి అక్రమంగా నిధుల తరలింపు వ్యవహారంపై తమ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను సీబీఐ అధికారులు శనివారం విచారించారు. విజయ్ నాయర్, ఇతరుల ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీకి రూ.100 కోట్ల తరలింపు, ఆప్‌కు చెల్లించిన డబ్బులను ఇతరుల నుంచి వసూలు చేయడంలో ఎంచుకున్న పద్ధతులపై ఆమెను ప్రశ్నించింది. అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా కవితను సీబీఐ ప్రశ్నలు అడిగినట్లు

- మిగతా 2వ పేజీలో

ఏపీ సీఎం జగన్‌పై రాళ్ల దాడి.. బస్సుయాత్రలో అగంతకుల దుశ్చర్య

ఎడమవైపు కనుబొమ్మపై గాయం

ఖండించిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్

దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 13 : 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో చురుగ్గా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాళ్లదాడికి తెగబడ్డారు. విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో దాభాకొట్ల సెంటర్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సీఎం జగన్‌కు ఎడమ కంటి పైభాగంలో గాయమైంది. రాయి దెబ్బకు 'వై' ఆకారంలో కనుబొమ్మపైన శరీరం చిట్లిపోయింది. జగన్‌తోపాటు ఆయన పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి సైతం గాయపడ్డారు. దుండగులు గుల్లేరుతో గురి తప్పకుండా కొట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. బస్సు పైనుంచి జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. గాయం తగిలిన వెంటనే బస్సులోని వైద్య సిబ్బంది జగన్‌కు ప్రథమ చికిత్స చేశారు.

జగన్‌పై రాళ్లదాడి జరిగిందని తెలిసిన వెంటనే వైసీపీ శ్రేణులు విజయవాడలో ఎక్కడికక్కడే ఆందోళనలు చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విజయవాడ సిటీలోకి 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర రావడంతో జగన్‌ను చూసేందుకు జనం పోటెత్తారు. అప్రతిహతంగా కొనసాగుతున్న బస్సుయాత్రను, భారీగా వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకనే టీడీపీ వర్గాలు ఈ దాడికి పాల్పడ్డాయని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు విచారణ

- మిగతా 2వ పేజీలో

ఏపీ సీఎం జగన్‌పై రాళ్ల దాడి.. బస్సుయాత్రలో అగంతకుల దుశ్చర్య

- మొదటిపేజీ తరువాయి

చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరించిన వారి గురించి ఆరా తీస్తున్నారు. రాళ్ల దాడి జరిగినప్పటికీ.. ప్రాథమిక చికిత్స అనంతరం జగన్ తన బస్సుయాత్రను కొనసాగించారు.

బాధ్యులను వెంటనే శిక్షించాలి..

ఏపీ సీఎం జగన్‌పై జరిగిన దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఖండించారు. 'జగన్ అన్నా జాగ్రత్తలు తీసుకోండి. మీరు సురక్షితంగా ఉన్నారు సంతోషం. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదు. ఎన్నికల సంఘం ద్వారా కఠినమైన చర్యలు చేపట్టాలని నేను ఆశిస్తున్నాను' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇది హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. జగన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సైతం జగన్‌పై దాడిని ఖండించారు. రాజకీయ విభేదాలు ఎప్పుడూ హింసాత్మకంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు సభ్యత, పరస్పర గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగన్ సోదరి, ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందిస్తూ.. రాళ్ల దాడిలో జగన్ గాయపడటం బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ఈ హింసను ప్రతి ప్రజాస్వామిక వాది ఖండించాలని కోరారు. జగన్‌పై దాడిని టీడీపీ అధినేత చంద్రబాబు ఖండించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

శరత్ రూ.14 కోట్లు ఎందుకిచ్చారు?

- మొదటిపేజీ తరువాయి

తెలిసింది. మద్యం కుంభకోణంలో కవిత విచారణ కోసం మూడు రోజులపాటు సీబీఐ కస్టడీకి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం కవితను 4-5 గంటల పాటు సీబీఐ విచారించింది. ఇతర నిందితుల, ప్రభుత్వ అధికారుల పాత్రపై సమాధానాలు రాబట్టేందుకు ప్రయత్నించింది. అరబిందో శరత్ చంద్రారెడ్డికి ఐదు మద్యం రిటైల్ జోన్లు దక్కినందుకు ప్రతిఫలంగా భూమి అమ్మకం పేరుతో ఆయన దగ్గర నుంచి వసూలు చేసిన రూ.14 కోట్లకు సంబంధించిన సాక్ష్యాలను సీబీఐ ఆమె ముందు ఉంచి ప్రశ్నించింది. ఆ డబ్బులు ఎక్కడికి తరలించారో చెప్పాలని కోరింది. డబ్బు చెల్లించాక కూడా శరత్ చంద్రారెడ్డికి భూమి బదలాయింపు చేయక పోవడం, ఐదు రిటైల్ జోన్లకు మొత్తం రూ.25 కోట్లు(జోన్‌కు రూ.5 కోట్ల చొప్పున) ఇవ్వాలని లేకపోతే వ్యాపారానికి నష్టం చేస్తానని బెదిరించారన్న ఆరోపణపై ప్రశ్నించినట్లు తెలిసింది. తెలంగాణ జాగృతి సంస్థకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద శరత్‌చంద్రారెడ్డి ఇచ్చిన రూ.80 లక్షలపై ఆరా తీసినట్లు తెలిసింది. బినామీ అరుణ్ పిళ్లై రూపంలో ఇండో స్పిరిట్ హోల్‌సేల్ లైసెన్స్‌లో కవిత భాగస్వామి అయిందన్న ఆరోపణలపై అడిగినట్లు తెలిసిందన్నారు. సీబీఐ అధికారుల ప్రశ్నలలో కొన్నిటికి కవిత ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. చాలా ప్రశ్నలకు సమాధానాలను దాటవేశారు. శనివారం సాయంత్రం కవితను ఆమె భర్త అనిల్, న్యాయవాది మోహిత్‌రావు, పీఏ శరత్ కలిశారు. సీబీఐ దర్యాప్తు తీరుపై వారితో ఆమె చర్చించినట్లు తెలిసింది. సీబీఐ ప్రశ్నించడం, అరెస్టును సవాల్ చేస్తూ దాఖలు చేసిన రెండు పిటిషన్లను కోర్టు శుక్రవారం కొట్టివేసిన నేపథ్యంలో న్యాయపరంగా ముందుకెళ్లడం ఎలా అన్నదానిపై చర్చించినట్లు తెలిసింది.

'హెల్త్ డ్రింక్స్' నుంచి.. బోర్న్‌విటా ఔట్!

- మొదటిపేజీ తరువాయి

పానీయాలను (డ్రింక్స్/బేవరేజెస్) 'హెల్త్ డ్రింక్స్' క్యాటగిరీ నుంచి తొలగించాలని ఆదేశించింది. గత ఏడాది ఏప్రిల్‌లోనే ఎన్సీపీసీఆర్ బోర్న్‌విటాకు మొట్టికాయ వేసింది. తప్పుదోవ పట్టించే వాణిజ్య ప్రకటనలు, ప్యాకేజింగ్, లేబుళ్లను ఉపసహరించుకోవాలని ఆదేశించింది. దీనికి కారణం 'ఫుడ్‌ఫార్మర్'గా పేరొందిన రేవంత్ హిమత్‌సింగ్‌కా యూట్యూబ్ వీడియో! పిల్లలకు బలవర్ధకమైందన్న నమ్మకంతో కొన్ని దశాబ్దాలుగా వాడుతున్న బోర్న్‌విటాపై ఆ వీడియో గగ్గోలు పుట్టించింది. ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువల గురించి బోర్న్‌విటా కంపెనీ ప్రకటనలు అబద్ధమని ఆ వీడియోలో హిమత్‌సింగ్‌కా ఆరోపించారు. బోర్న్‌విటాలో సగానికి సగం చక్కెర ఉంటోందని పేర్కొన్నారు. అంతేకాక కోకో సాలిడ్స్, కలరెంట్ల వల్ల పిల్లలు క్యాన్సర్ సహా తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు మీడియా కథనాలను ఎన్సీపీసీఆర్ పరిగణనలోకి తీసుకుని విచారణ నిర్వహించింది. బోర్న్‌విటాలో చక్కెర శాతం పరిమితికి మించి ఉందని గుర్తించింది. ఈ నేపథ్యంలో నాలుగు నెలల కిందట బోర్న్‌విటాలో చక్కెరను 15 శాతం తగ్గిస్తున్నట్టు మాండెలెజ్ సంస్థ ప్రకటించింది. ఈ తగ్గింపు తక్కువే అయినప్పటికీ తమకు గొప్ప విజయమని హిమత్‌సింగ్‌కా అన్నారు. తల్లిదండ్రుల్లో అవగాహన పెరిగిందని, వారు బోర్న్‌విటాలాంటి ఉత్పత్తులపై లేబుళ్లను నిశితంగా పరిశీలిస్తున్నారని చెప్పారు. కాగా, పిల్లలు రోజువారీ తీసుకోవాల్సిన చక్కెర పరిమితి కంటే బోర్న్‌విటాలో తక్కువే ఉందని మాండెలెజ్ కంపెనీ ఇదివరకే ఓ ప్రకటన చేసింది. బోర్న్‌విటాలో రోగ నిరోధకతను పెంచే విటమిన్ ఏ, సీ, డీ, ఐరన్, జింక్, కాపర్, సెలీనియం ఉన్నాయని పేర్కొంది.

వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీల్లో కొత్త కోర్సులు.. పెరగనున్న సీట్లు

2024-25లో పెరగనున్న నాలుగు వేల సీట్లు

ఇండస్ట్రీ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్‌పై ఆఫర్

హైదరాబాద్, ఏప్రిల్ 13 : దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలైన ఐఐటీలు కొత్త కోర్సులను అందుబాటులోకి తెస్తున్నాయి. 2024-25 విద్యాసంవత్సరంలో పలు కోర్సులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయి. కొత్త కోర్సులు, సీట్ల సంఖ్య పెంపుదలతో వచ్చే విద్యాసంవత్సరంలో 4 వేల వరకు సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్న ది. ఇంజినీరింగ్ ఫిజిక్స్ పేరుతో నూతన బీటె క్ డిగ్రీని ఐఐటీ తిరుపతి అందుబాటులోకి తీసుకురానున్నది. 2024-25 విద్యా సంవత్సరంలో 10 సీట్లతో ఈ కోర్సును అందుబాటులోకి తీసుకురానున్నారు. కోర్సుకు డిమాండ్‌ను బట్టి సీట్ల సంఖ్యను పెంచుతారు. క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సును ఐఐటీ బాంబే ప్రవేశపెట్టనున్నది. ఇంటర్ డిసిప్లినరీ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం కింద ఈ కోర్సును అందుబాటులోకి తీసుకొస్తారు. ఈ-మొబిలిటీ, మెడికల్ ఇంజినీరింగ్, సస్టైనబిలిటీ (సుస్థిరాభివృద్ధి) కోర్సులను ఐఐటీ మద్రాస్ వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి తేనున్నది. ఐఐటీ మద్రాస్‌లో సస్టైనబిలిటీ (సుస్థిరాభివృద్ధి) కోర్సును మైనర్‌గా ప్రవేశపెట్టారు. జర్మనీ యూనివర్సిటీ సహకారంతో వాటర్ సెక్యూరిటీ అండ్ గ్లోబల్ చేంజ్ కోర్సునూ జాయింట్ మాస్టర్స్ ప్రోగామ్‌గా ప్రారంభించనున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లో ఇంటర్ డిసిప్లినరీ పీహెచ్‌డీ కోర్సుల్లో కొలాబరేటివ్ రీసెర్చ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంట్లో భాగంగా కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ విభాగం వారితో కలిసి రీసెర్చ్ చేస్తారు.

సర్కారు మెడలు వంచేది ముమ్మాటికీ గులాబీ దళమే: కేసీఆర్

- మొదటిపేజీ తరువాయి

వనరులను వాడుకొనే నైపుణ్యం కనిపిస్తలేదు. పదేండ్ల క్రితం మనం మరిచిపోయిన ఇబ్బందులు మళ్లీ కనిపిస్తున్నయ్.

ఐదు పథకాలు పెట్టినం.. ఆత్మవిశ్వాసాన్ని నింపినం

15 ఏండ్లు పోరాటం చేసి మీ అందరి దీవెనతో, మద్దతుతో ఆనాడు ఖమ్మం జైలులో ఉండి దీక్ష చేసిన. ఆరోగ్యం పాడైతే నిమ్స్ దవాఖానలో 13 రోజులు దీక్ష చేసి చచ్చిపోయే స్థితిలో చావునోట్లో తలపెట్టి ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం వచ్చిన కొత్తలో అనేక ఇబ్బందులుండె. కరెంట్‌కోతలు, కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, సాగునీటి, మంచినీటి సమస్యలుండె, రైతాంగం చాలా ఇబ్బందుల్లో ఉండె. దాన్ని నివారించాలని కోడి తన రెక్కల కింద పిల్లలను కాపాడుకున్నట్టు రైతాంగాన్ని కాపాడుకున్నాం. రైతుకు కులం లేదు. ఎవరికి భూమి ఉంటే వారు రైతులు. అన్ని కులాల్లో రైతులుంటరు. వారిని కాపాడాలని, గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు కావాలని, పట్టుబట్టి ఐదు పథకాలు పెట్టాం. ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా పథకాలు పెట్టి రైతాంగాన్ని కాపాడుకున్నాం. దేశంలోనే తొలిసారి రైతుబంధుతో ఎకరానికి రూ.10 వేలు ఇచ్చే పథకాన్ని తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా కరెంటు పోకుండా, మోటర్లు కాలకుండా, ట్రాన్స్‌ఫార్మర్లు పేలకుండా 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసినం. గుంట భూమి ఉన్న రైతు చనిపోయినా 10 రోజుల్లోనే రూ.5 లక్షల బీమా ఇచ్చినం. రైతుల పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి బ్యాంకుల ద్వారా నేరుగా ఖాతాల్లో డబ్బులేసినం. ఇలాంటి కార్యక్రమాలతో రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపినం.

స్కాలర్‌షిప్‌లు మాయమైనయ్

అంబేద్కర్, జ్యోతిబాపూలే మార్గంలో నడిచి 1,100 గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి జూనియర్ కాలేజీలుగా మార్చినం. కులం మతం లేకుండా దళితులు, గిరిజనులు, ముస్లింల కోసం పేద వర్గాలు, బలహీన వర్గాల కోసం గురుకులాలను ఏర్పాటుచేసినం. ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వందలు, వేల మందికి సీట్లు వచ్చినయ్. ఓసీలు సహా అన్ని వర్గాలకు రూ.20 లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినం. దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు, ఓసీ బిడ్డలు ఓవర్సీస్ సాలర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిసున్నారు. ఈ రోజు ఇవన్నీ మాయమైనయ్. గత ఐదు నెలల్లో ఒక్క బిడ్డకూ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇవ్వలేదు.

మెడలు వంచుతం.. దళితబంధు ఇప్పిస్తం

దళిత వాడలు ధనిక వాడలు కావాలని దళితబంధుతో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినం. ఏడాదికి లక్ష కుటుంబాలో, రెండు లక్షల కుటుంబాలో బాగుచేసుకోవాలని ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చినం. కేసీఆర్ 10 లక్షలిస్తే తాము 12 లక్షలిస్తామని కాంగ్రెసోళ్లు మాయమాటలు చెప్పిండ్రు. 1.30 లక్షల దళితబిడ్డలకు మేం దళితబంధు మంజూరు చేసినం. ప్రొసీడింగ్స్ ఇచ్చినం. డబ్బులు జిల్లా కలెక్టర్లకు పంపినం. రూ.12 లక్షలిస్తమని నమ్మబలికిన కాంగ్రెస్ ఈ రోజు ఒక్కరికీ ఇవ్వటం లేదు. 12 లక్షలు కాదు కదా.. 10 లక్షలైనా ఇవ్వటం లేదు. అకౌంట్లను ఫ్రీజ్ చేసి డబ్బులు వాపస్ తీసుకున్నరు. దళిత సమాజంలో ఉండే మేధావులు, యువత దీనిపై తీవ్రంగా ఆలోచించాలి. మౌనంగా ఉంటే ఈ సమస్య పరిష్కారం కాదు. పోరాటం చేయకుండా దళితబంధు డబ్బులు రావు. ఈ 1.30 లక్షల మందిని నేనే స్వయంగా తోడ్కోని వచ్చి సచివాలయం పక్కనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేస్తా. ఈ ప్రభుత్వ మెడలు వంచుతం.. దళితబంధు డబ్బులను ఇప్పిస్తం. దళిత బిడ్డలంతా మీ గ్రామాలు, పట్టణాలొకొచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయండి. ఏమయ్యా..! మా దళితబంధు ఎక్కడ పోయింది? మా ప్రొసీడింగ్స్ ఎక్కడికి పోయినయ్? మాకు 12 లక్షలిస్తమన్నరు కదా.. ఎక్కడ పోయినయ్? అని అడగాలి.

తులం బంగారం ఏది?

కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పుడు తులం బంగారం ఏడపోయింది? మొన్న సిరిసిల్లలో కూడా అడిగిన. ఈ ప్రభుత్వానికి తులం బంగారం కొందామంటే మారెట్‌లో దొరుకతలేదా? ఇది ప్రజలను మోసం చేయడం కాదా? కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందల కోట్లు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్థులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే పన్నును (రకాన్ని) వందకు వందశాతం రద్దు చేశాం. బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న ప్రభుత్వం కొనసాగిస్తదా? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏంది? అని నేను కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా.

కరెంటేది? నీళ్లేవి?

11 ఏండ్ల కిందట దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటింపావు సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లు, పరిశ్రమలు, ఐటీరంగానికి, అందరికీ 24 గంటల కరెంటు సరఫరా తొమ్మిదేండ్లపాటు ఇచ్చాం. దాన్ని కూడా సరిగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇవాళ ఉన్నది. మిషన్ భగీరథ అద్భుత పథకం. ఐక్యరాజ్యసమితి మన్ననలు పొందినది. 10 -11 రాష్ట్రాలు మేం కూడా అమలుచేస్తామని ఇక్కడికి వచ్చి అభినందించిన పథకం. అలాంటిది ఇవాళ మంచినీటి కొరత ఎందుకొస్తున్నది? ట్యాంకర్లు ఎందుకొస్తున్నయ్? మళ్లీ బోర్లు వేసే పరిస్థితి ఎందుకొచ్చింది? ఇది ఎవరి తెలివితక్కువతనం? కరెంట్‌కు ఏం రోగమొచ్చింది? మరి ఎట్లా సరిచేయాలి? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఓ నిర్ణయం తీసుకోవాలి. రేపు చేవెళ్లలో ఎంపీగా గెలిచే కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ.. ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటది.

ఓటు కొరడా ఝుళిపిస్తేనే పనులు

తస్మాత్ జాగ్రత్త! యావత్ తెలంగాణకు నా విన్నపం ఒక్కటే. ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు నెరవేరాలంటే చిన్న లాజిక్. ఓటు వేసే ముందు ఆలోచన చేయండి. ఆత్మవిమర్శ చేసుకోండి. బలమైన ప్రతిపక్షంతో మీరొక కొరడా ఝుళిపిస్తేనే, మీరొక సురుకు పెడితేనే మీ పనులన్నీ అయితయ్. ఐదు నెలల కిందట అడ్డగోలు మాటలెన్నో చెప్పినా, ఎన్ని పంగనామాలు పెట్టినా, ఏ పాలసీ సరిగా లేకపోయినా, ఉన్నవి ఊడగొట్టినా, కరెంటు సక్కగా ఇవ్వకపోయినా, రైతుబంధు పడకపోయినా, పంటలు కొనకపోయినా, రూ.500 బోనస్ ఇవ్వకపోయినా కూడా మాకే ఓటేసిండ్రు.. మేము ఏం జేయకున్నా ఎవ్వరేం అనరు అన్న అభిప్రాయమొస్తది. మోసం చేసినా, అబద్ధపు వాగ్దానాలు చేసినా మళ్లీ తమనే గెలిపించారని అంటారు. మీకేమీ చెయ్యరు. అందుకే మీ ఓటు ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌కే వేయాలి.

రంజిత్‌రెడ్డి పొద్దుతిరుగుడు పువ్వా?

బీఆర్ఎస్ పుణ్యాన గెలిచిన వ్యక్తి రంజిత్‌రెడ్డి మీకు తెలుసు. ఏం తక్కువ చేసినం రంజిత్‌రెడ్డికి? ఎంపీ టికెట్ ఇవ్వలేదా? గౌరవించలేదా? గెలిపించలేదా? నేనే వచ్చి మిమ్మల్ని ప్రార్థిస్తే మీరే ఓటు వేయలేదా? ఇవాళ ఎందుకు పార్టీ మారిండు? దేని కోసం మారిండు? ఆయనేమన్నా పొద్దుతిరుగుడు పువ్వా? అధికారం ఏడుంటే అటు తిరుగుతడా? అధికారం కోసమా? పదవుల కోసమా? పైరవీల కోసమా? ఇట్లాంటి వ్యక్తులకు మీరే సమాధానం చెప్పాలి. ఇట్లాంటి స్వభావం ఉన్న వ్యక్తులకు ఓటుతోనే దీటైన జవాబివ్వాలి.

పంటల బోనస్‌కు యుద్ధం చేద్దాం

అన్ని పంటలు కొంటామని కాంగ్రెస్ చెప్పింది. ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్నది. జొన్నలు కొంటాం, కందులు కొంటాం, వడ్లు కొంటాం, మక్కలు కొంటామన్నది. వానకాలం పంటలకు ఏమీ ఇవ్వలె. ఇవాళ యాసంగి పంటలకు కూడా కొనుగోళ్లు ప్రారంభమైనయ్. పంటకు బోనస్ ఇస్తరా? ఇయ్యరా? ఇయ్యకపోతే ఊకుందామా? యుద్ధం చేద్దామా? ఈ యుద్ధం రెండు రకాలుగా చెయ్యాలె. ఒకటి పంట కొనుగోళ్ల దగ్గర చేయాలె. అక్కడ స్పందన రాకపోతే.. ప్రతి క్వింటాల్‌కు రూ.500 కట్టివ్వకపోతే.. రెండోది ఓట్ల డబ్బాల దగ్గర యుద్ధం చేయాలె. ఓట్లు గుద్దుడు గుద్దితే దెబ్బకు దిగిరావాలె. డిపాజిట్లు రాకుండా ఓడగొట్టాలె. బిడ్డా నువ్ ఇస్తామని చెప్పి మోసం చేస్తే ఊర్కోం. తగిన గుణపాఠం చెప్తాం మీకు అని ఓట్లు గుద్ది నిరూపించాలి.

కేంద్రంలో కాంగ్రెస్సే!

- మొదటిపేజీ తరువాయి

సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన మహిళలు కాంగ్రెసలో చేరారు. వారికి సీఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటు జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో ఫిలింనగర్ బసవతారకంనగర్‌కు చెందిన ముస్లింలు కాంగ్రెసలో చేరారు.

సీఎంను కలిసిన ఎంఆర్‌పీఎస్ నేతలు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, కోర్ కమిటీ సభ్యులు సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వారు మీడియాకు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతునిస్తామనిసీఎం హామీనిచ్చారని వెల్లడించారు. ఎన్నికల తర్వాత పార్టీలో సముచిత స్థానం, రాజకీయ పదవులు ఇవ్వనున్నట్లు చెప్పారన్నారు.

దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్..

బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీఎం రేవంత్ కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి ఆయన భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అంబేద్కర్ 133వ జయంతి (ఏప్రిల్ 14)ని పురస్కరించుకొని సీఎం ఆయనను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణకు జవజీవాలు పోసిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతోందని వెల్లడించారు.

ఆస్తులపై కేటీఆర్ లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అంటిన ఫోన్ ట్యాపింగ్ బురదను ఇతరులకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన చేశారని ఆరోపించారు. మంత్రుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని, దీనిపై లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా అంటూ కేటీఆర్ దిగజారుడుగా మాట్లాడుతున్నారని, తమ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని చెప్పారు.

బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్

బీజేపీకి మేలుచేసేలా కాంగ్రెస్ బలహీన అభ్యర్థులు బరిలో

సర్పంచ్‌గా చేసిన వ్యక్తికి మెదక్ పార్లమెంట్ టికెట్

కరీంనగర్‌లో ఇప్పటివరకు ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదు

ఉద్యోగాల భర్తీపై బీజేపీ శ్వేతపత్రం విడుదల చేయాలి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం: మాజీ మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి, ఏప్రిల్ 13 దుబ్బాక : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యాయని, బీజేపీకి మేలు జరిగేలా కాంగ్రెస్ బలహీన అభ్యర్థులను బరిలో నిలిపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన, దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. పటాన్‌చెరులో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు మెదక్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ టికెట్‌ను సర్పంచ్‌గా పని చేసిన వ్యక్తికి ఇచ్చిందని అన్నారు. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్లలో వీక్ క్యాండెట్లను కాంగ్రెస్ బరిలో నిలిపిందని విమర్శించారు. కరీంనగర్‌లో ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయినా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 13) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 పార్లమెంట్ సీట్లు గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నుండి శుక్రవారం సుమారు 1000 మండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బంద్రు శోభారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చేరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల ఉన్న నమ్మకం, ప్రజాకర్షక పాలన పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఖాళీ అవ్వడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు కుత్బుల్లాపూర్ కబ్జాలకు అడ్డాగా మారిందని అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన భారతీయ జనతా పార్టీని ఎవరూ పట్టించుకోరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఆవుల పావని జగన్ యాదవ్ ,రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, జి శ్రీనివాస్ యాదవ్, ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, ఎన్ ఎం సి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా జెనరల్ సెక్రెటరీ రఫియా బేగం, సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, ఆశి మల్లేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈద్ మిలాప్ కార్యక్రమం

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 13(వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో ఉన్న సయ్యద్ మెహరాజ్ అలీ జూబ్లీహిల్స్ కాంటెస్ట్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన తన పార్టీ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాజిద్ ఖాన్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ .ఫయాజ్. జమీల్ పాషా నిస్సార్ సాజిత్ ఇతరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి తక్షణమే వేతనాలు చెల్లించాలి

మాజీ వార్డు సభ్యులు వీరమల్ల వెంకటయ్య

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్13(వాయిస్ టుడే) గ్రామపంచాయతీ సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి పూర్తి మద్దతు తెలపడం జరిగిందని, సిపిఎం నాయకులు మాజీ వార్డు సభ్యులు వీరమల్ల వెంకటయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ లోయపల్లి గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేని కారణంగా, గత మూడు రోజులుగా విధులు బహిష్కరించి ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు. సరైన సమయానికి జీతాలు ఇవ్వని కారణంగా, కార్మికులు సమ్మెలో ఉండటం వలన గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది, అదేవిధంగా ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంది. దీనివలన గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే ఆరు నెలల జీతాలు ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సిబ్బందికి వేతనాలు ఇవ్వనీ ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి గంపెల్లి రాజు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు సిద్ధగోని మహేష్, ముక్కా వెంకటయ్య, సుంకరి దినేష్, మాధవన్ కిరణ్, మాధవని రాజు, మాధగోని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన

- హాజరైన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 13) : 132-జీడిమెట్ల డివిజన్ జయరాం నగర్ లోని మైసమ్మ పోచమ్మ దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద శనివారం ముఖ్యఅతిథిగా హాజరై చండీ హోమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో అమ్మవార్ల ఆరాధన ప్రత్యేకమన్నారు. ఇంట్లో ఏ ఆపద వచ్చిన, శుభకార్యం చేపట్టిన ప్రజలంతా మొదట అమ్మవారినే కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జయరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మన్య హరి, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, దేవాలయ కమిటీ చైర్మన్ నర్సింహులు, సభ్యులు మన్నె నరేష్, ఉపేందర్, రమేష్, రాములు, నాయకులు ముద్దాపురం ప్రభాకర్ గౌడ్, సుధాకర్, కృష్ణ గౌడ్, జ్ఞానేశ్వర్, అరుణారెడ్డి, సమ్మయ్య నేత, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 13(వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం, యూసఫ్ గూడా డివిజన్, వెంకటగిరి పరిధిలోని బూత్ కోఆర్డినేటర్స్, బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూసఫ్ గూడ డివిజన్ ఎలక్షన్ ఇన్చార్జ్ సురభి నవీన్ రావు , ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు కోఆర్డినేటర్స్ బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, కొండపల్లి చంద్రమోహన్, భానుతేజా, కొండ నాగార్జున, నగ్నూర్ సందీప్, పొన్నాల శ్రీనివాసరావు, సతీష్, కొండ శ్రీనివాస్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజికవర్గ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల సమావేశం

స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

సమావేశానికి హాజరుకానున్న మంత్రి శ్రీధర్ బాబు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్13(వాయిస్ టుడే) పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అదేశాల మేరకు, నియోజికవర్గ బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరగనుంది. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో, సోమవారం రోజున మన్నెగూడలోని బిఎమ్ఆర్ సార్థ కన్వెన్షన్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ సమావేశానికి నియోజికవర్గంలోని రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు హాజరు కావలసిందిగా కోరారు.

బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అశోక్ యాదవ్, జహంగీర్ బాయ్, లు నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి ఘాటుగా స్పందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే ఓర్వలేక రౌడీలని చేర్చుకుంటారని మాట్లాడుతారా గతంలో మీరు చేసిన పనేంటి మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా మాట్లాడే ముందు నీ చుట్టూ ఉన్న వాళ్లంతా రౌడీలు భూకబ్జాలదారులు కాదా అని ప్రశ్నించారు? ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని వారు మండిపడ్డారు కొందరు చేరగానే ఎందుకంత భయం మీ పార్టీ పెద్ద నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఇంటికి వెళ్లి కాళ్లకు దండం పెట్టుకుంటున్నారు వారిపై దృష్టి పెట్టండి ముందు ముందు బిఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయం కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని అన్నారు ఏ పార్టీ నాయకులు వచ్చినా మా పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఒకవైపు సంక్షేమ పథకాలకు ప్రజలంతా ఆకర్షితులై ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలనే ఆలోచనతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే ఒంటరి అయిపోతామని భయమేస్తుందా అని ఎద్దేవా చేశారు మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో శేహన్షాఆనంద్, శ్రీరాములు, మోహన్ బాబు శ్రీను అస్లాం గౌస్ పాషా, సయ్యద్, రహీం, నరసింహ, బీరప్ప, తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభ విజయవంతం చేయాలి

తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గంటా విజయ్ కుమార్

కరీంనగర్‌లో ఈ నెల 14న జరిగే పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభ విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గంటా విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో పటేల్ యూత్ ఫోర్స్ గర్జన పోస్టర్లను ఫోరం సతీష్, కో కన్వీనర్ శ్రీధర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పటేల్ యూత్ ఫోర్స్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని వీ కన్వెన్షన్లో లో పటేల్ యూత్ గర్జన నిర్వహిస్తున్నామని, గడిచిన ఏడాది కాలంగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మున్నూరుకాపు విద్యార్థులు చదువుల కోసం హైదరాబాద్కు వస్తుంటారని, వారికి సరైన వసతి లేక ప్రైవేట్ హాస్టల్లో నివాసం ఉంటున్నారన్నారు. వెయ్యి మంది బాలబాలికల కోసం వసతి గృహం సాదించుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రతి ఒక్క మున్నూరుకాపు తమ పేర్లకు పటేల్ ను జోడించుకోవాలని, పటేల్ గెజిట్ను సైతం సమిష్టిగా సాదించుకుంటామన్నారు. 14న జరిగే పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభకు జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపు జర్నలిస్టులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

దేశం సుభిక్షంగా ఉండాలి అన్నా కేంద్రంలో మళ్లీ ఢిల్లీలో ఉండాల్సిన నాయకుడు నరేంద్ర మోదీ

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతిమని కావ్యకిషన్ రెడ్డి

అంబర్‌పేట, ఏప్రిల్ 13బీ(వాయిస్ టూడే) దేశం సుభిక్షంగా ఉండాలి అన్నా కేంద్రంలో మళ్లీ ఢిల్లీలో ఉండాల్సిన నాయకుడు నరేంద్ర మోదీ ఆయనకు ఓటు వేసి గెలిపించండి. సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి ని మరోసారి ఆశీర్వదించండి"అని కేంద్ర మంత్రి సతిమని కావ్యకిషన్ రెడ్డి కోరారు. అంబర్పేట్ నియోజకవర్గంలోని వైభవ్ నగర్ కాలనీ లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరి చరణ్, గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ అందరూ దేశం కోసం, మన భవిష్యత్? కోసం, దేశంలో అభివృద్ధి కోసం ఓటు వేయాలనీ,మోదీ మన దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిరని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి మోదీనీ గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందనీ బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ హరి చరణ్ కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా పాండురంగయ్య, బాదంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు జగన్, బిజెపి నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) సత్య సాయి సేవా సమితి బోయినపల్లి వారు ప్రజల దాహార్తిని తీర్చడానికి న్యూ బోయిన్పల్లి బస్టాండ్ లో చలివేంద్రాన్ని సత్య సాయిసేవా సమితి సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేడ్చల్ డిపో మేనేజరు ఎ. సుదాకర్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా వారు చెప్పినట్టుగా అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే నినాదంతో వీరందరూ ప్రేమపూర్వకంగా అందరి దాహార్తి తీర్చడానికి మట్టి కుండలో నుండి చల్లనిమంచి నీటిని బస్టాప్ లో నిలబడే ప్రతి బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు దాహార్తిని తీరుస్తున్న సత్య సాయి సేవ సమితి సభ్యులు ప్రయాణికులు సేవా సమితి సభ్యులకు అభినందనలు తెలియజేశారు . ఈ చలివేంద్రం ఉదయము 9:30 నుండి సాయంత్రం 6:00 గం వరకు నిర్వహింపబడుతుంది అని వారు తెలిపారు అందరికీ సాయిరాం సాయిరాం అని చెబుతూ మంచినీళ్లు అందజేస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మిగతా ప్రజలందరూ సత్యసాయి సేవా సమితి బోయినపల్లి వారికి అభినందనలు తెలియజేశారు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడంలో సమితి కన్వీనర్ చంద్రశేఖర్, మోహన్ రావు, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, మధు తదితరులు సత్యసాయి సేవా సంస్థ సేవాసభ్యులు సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో స్పీడ్ పెంచిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతీది) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో ని వార్డ్ 4,5,8వ వార్డులలో కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచారంలో భాగంగా అడుగడుగున హారతులతో మహిళలు ఘన నిరాజనం పలికారు డప్పు వాయిద్యాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేతిలో హస్తం గుర్తు నమోనాలను చేతపట్టి కాంగ్రెస్ జెండాలను చేత పట్టుకొని దారి పొడవునా హస్తం గుర్తుకే మన ఓటు అని నినాదాలు చేస్తూ ప్రచారాన్ని దుమ్మురే కొట్టారు కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరుగ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వెన్నెల గద్దర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు

శ్రీ రామనవమి ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో చర్చించిన జంపన్న

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కంటోన్మెంట్ ఆరోవ వార్డు లో ని శివ పంచాయతన హనుమాన్ దేవాలయం లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ,ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు.అనంతరం శ్రీ రామ నవమి ఏర్పాట్ల పై ఆలయ కమిటీ సభ్యుల తో చర్చించారు.జంపన మాట్లాడుతూ..శ్రీ రాముల వారి కళ్యాణం కు వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని దేవుడి ఆశీర్వదాలు పొందాలని కోరారు.కార్యక్రమంలో పిప్పర్మెంట్ శంకరయ్య, విజయ్, విఘ్నేష్,సాయి యాదవ్,నాగ భూషణం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిను కలిసిన రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 13 (వాయిస్ టుడే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ నివాసానికి విచ్చేశారు రహ్మత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మర్యాద పూర్వకం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రైమత్ నగర్ లో ఉన్న పలు సమస్యలను వివరించారు.

ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్13(వాయిస్ టుడే) జర్పుల కిస్టు(45) అని ఆటో డ్రైవర్ తప్పిపోయిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో కుర్మల్‌గూడలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఇంద్రనగర్ కాంప్లెక్స్, కుర్మల్‌గూడలో నివాసముంటున్న జర్పుల కిష్టు, గత నెల ఒకటో తారీకున, తన సన్నిహితుల వద్ద ఆటోను అద్దెకి తీసుకొని వెళ్లిన వ్యక్తి, నెల రోజులు గడిచిన ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని భార్య ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది. గతంలో కూడా ఒకసారి ఇలా జరిగిందని, వారం పది రోజులు తర్వాత తిరిగి ఇంటికి వచ్చాడని ఆమె తెలిపిందని, కానీ ఇప్పుడు నెల రోజులు గడిచిన రాకపోవడంతో, ఆమె వాళ్ల బంధువుల వద్ద సమాచారం తీసుకోగా అతని ఆచూకీ దొరకకపోవడంతో, అతను తప్పిపోయాడని ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ బంగారంతో బ్యాంకులో రుణం పొందిన కేటుగాళ్లు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్13(వాయిస్ టుడే) ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ తుర్కాయంజాలలో ఆడిట్ నిర్వహించగా, నకిలీ బంగారంతో బంగారం రుణం తీసుకున్నాట్లు, నకిలీ బంగారు వస్తువులు బయటపడ్డాయి. ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ ఆడిటర్ సోమనాథ్ బంగారాన్ని తనిఖీ చేయగా, నకిలీ బంగారాన్ని కుధవ పెట్టినట్టుగా గుర్తించారు. ఆ సమయంలో రజనీకాంత్, సంతోష్. శివ కుమార్, హనుమత్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ప్రధాన నిందితుడు పూజారి శ్రీనివాస్‌లు, అతని కార్మికులు గుడిమల్ల మహేష్, రహీం పాషా షేక్ లు, నకిలీ బంగారాన్ని బ్యాంకులో తనకా పెట్టి దాదాపు 29 లక్షల వరకు రుణం పొందినట్లు తెలిపారు. దాని కారణంగా ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ కంపెనీకి లక్షల రూపాయల ఆర్థిక నష్టం వచ్చినందున, ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంతటి మోసానికి దిగజారిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ వారు పోలీసులను అభ్యర్థించారు.

శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన నిర్వహించిన ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం

కూకట్ పల్లి : ఏప్రిల్ 13(వాయిస్ టుడే) శనివారం రోజు బిహెచ్ఇయల్ గ్రౌండ్స్ లో జరిగిన శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన వారు నిర్వహించిన ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎంఎల్ఏ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. వారిని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ శాంతి మరియు సోదరభావం మరియు జాతి నిర్మాణంలో సామాజిక పరస్పర చర్యను సులభతరం చేయడంలో, మంచి శరీరాన్ని మరియు మంచి మనస్సును కాపాడుకోవడంలో మానవ వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో క్రీడలు ఒక ముఖ్యమైన అంశం అని అన్నారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.

మేడిపల్లిలో బిజెపి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 13 మేడిపల్లి : శనివారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం లోని బిజెపి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నుండి ర్యాలీగా బయలుదేరి మేడిపల్లి లో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఈటెల రాజేందర్ మరియు ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి అధ్యక్షుడు అనిల్ రెడ్డి, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదనంతరం పిర్జాదిగూడ ఎం కన్వెన్షన్ లో వివిధ పార్టీల నుండి భారీగా బిజెపిలోకి ఈటెల సమక్షంలో చేరడం జరిగింది. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు పిర్జాదిగూడ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని ఇప్పటివరకు వంద రోజులు దాటినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినా హామీలు నెరవేర్చలేదని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు రెండేనని నన్ను మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా బారి మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని మీకు అనునిత్యం ఎల్లవేళలా అండగా ఉండి పనిచేస్తానని అన్నారు. అనంతరం బోడుప్పల్ బిజెపి నాయకులతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని వివిధ పార్టీల నుండి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడిపల్లి బిజెపి అధ్యక్షులు అనిల్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీసీ మోర్చా నాయకులు, ఎస్టీ మోర్చా నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి పీర్జాదిగూడ నాయకులు

తోటకూర వజ్రేష్ యాదవ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో చేరిక

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 13 మేడిపల్లి : టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి,వారి చేతుల మీదుగా కండువా కప్పుకున్న పీర్జాదిగూడ ముఖ్య నాయకులు, ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ కెమేరా ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లడుతూ దుకాణాలు,కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎక్కువైందని, ఇటీవలి కాలంలో భద్రతా కోసం చాలామంది సీసీ కెమేరా లపై ఆధార పడుతున్నారన్నారు. ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కుడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటం లో సీసీ కెమేరాలు బాగ ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ -కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ సంతోష్,జనరల్ సెక్రటరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఎన్నికల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి

స్వార్థంతో పార్టీలు మారే నాయకుల కన్నా ప్రజాసేవకు అంకితమైన నాయకులను ఎన్నుకోవాలి: శ్రీధర్ రెడ్డి

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదితని కేసీఆర్ నియమించిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డు బొల్లారంలో మాజీ బోర్డు సభ్యుడు లోకనాధం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఎన్నికల సమావేశానికి ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి , ఎంఎల్ఏ అభ్యర్థి నివేదిత హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ నే కుటుంబంగా భావించిన గొప్ప వ్యక్తి సాయన్న , బ్రతికినంత కాలం నిస్వార్థంగా ప్రజా సేవ చేసిన వ్యవహారశైలి సాయన్నదని గుర్తుచేశారు. అటువంటి ప్రజాసేవకు అంకితం అయిన కుటుంబానికే కేసీఆర్ అవకాశం కల్పించారు, దురదృష్టవశాత్తూ ఉప ఎన్నిక రావడం జరిగింది, కాబట్టి ఈ సారి కూడా తండ్రి యొక్క వ్యవహారశైలి తో ప్రజల ముందుకు వస్తున్న నివేధితని మళ్ళీ మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వార్థం తో పార్టీలు మారే నాయకులకు కాకుండా ప్రజా సేవకు అంకితమైన నాయకులను ఎన్నుకోవాల్సి భాధ్యత ప్రజలపై, ఉందన్నారు ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం, సాయన్న కంటోన్మెంట్ కు చేసిన మంచిని గుర్తు చేస్తూ ప్రచారం ముమ్మరం చేయాలని దిశా నిర్దేశం చేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను, అలాగే మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, లోక నాధన్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు పై ప్రమాదం

ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్13(వాయిస్ టుడే) ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిది, రావిరాల సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ పై, ఉల్లిగడ్డ లోడుతో వస్తున్న వాహనం, ప్రమాదానికి గురై బాలుడు మృతి చెందాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వాహనంలో, అంబాజీ అతని సోదరుడు, కుమారుడు, ఉల్లిగడ్డ లోడుతో అశోక లీలాండ్ వాహనంలో, శంషాబాద్ ఎగ్జిట్15 వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి పెద్దంబర్‌పేట వెళ్తుండగా, డ్రైవర్ విట్టల్ వాహనాన్ని వేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ వావిరాల సమీపంలోకి రాగానే రేలింగుకు ఢీకొట్టడంతో వాహనం ప్రమాదానికి గురైంది. అక్కడికక్కడే బాలుడు మృతి చెందగా, డ్రైవర్ మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు ఆదిభట్ల పోలీసులు తెలిపారు.

భూ కబ్జాలపై మౌనం పాటిస్తున్న అఖిలపక్ష కమిటీ

బోడుప్పల్ ప్రభుత్వ భూములకు బోగస్ పత్రాలతో పట్టాదారిగా పాశం మల్లేష్

భూ కబ్జాదారుడికి మద్దతుగా తప్పుడు రాతలు రాస్తున్న కొంతమంది రిపోర్టర్లు..!

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 13 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి బోగస్ పత్రాలతో సర్వేనెంబర్ 63/26 నుండి 63/38 వరకు అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, గతంలో అఖిలపక్ష కమిటీ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి ఇప్పుడు మౌనం పాటించడం పై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. తప్పుడు డాక్యుమెంట్లతో సుమారు 300 గజాల స్థలం కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న పాశం మల్లేష్, కొడుకు పాశం సంతోష్, వీరికి అండగా ఒక అడ్వకేట్ తప్పుడు డాక్యుమెంట్లకు కోర్టు ఆర్డర్ కాపి తెచ్చి భూకబ్జాదారుడికి వత్తాసు పలుకుతున్న ప్రైవేట్ అడ్వకేట్, భూ కబ్జాదారుడు, కోర్టు ఆర్డర్ కాఫీతో అధికారులను బెదిరిస్తూ చెలరేగిపోతున్నారు. మల్లాపురం వెళ్లే ప్రధాన రహదారిలో రాత్రికి రాత్రే నిర్మాణాలు చేస్తున్నారు. ఉదయాన్నే రెవిన్యూ అధికారులు గతంలో ఐదు సార్లు కూల్చి వేయడం జరిగింది. పాశం మల్లేష్, పై రెవెన్యూ అధికారులు మేడిపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. కానీ ఏకంగా రెవిన్యూ అధికారులపై కోర్టు ద్వారా కులాన్ని అడ్డుపెట్టుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అధికారులను, నిజం నిర్భయంగా రాసిన విలేకర్ పై తప్పుడు కేసు నమోదు చేయించి, భూ కబ్జాదారుడికి మద్దతుగా కొంతమంది రిపోర్టర్లతో వార్తలు రాయడం సిగ్గుచేటు, నిజం నిర్భయంగా తెలుసుకొని వార్తలు రాయాలి కానీ ఇక్కడ కొంతమంది దొంగలకు భూకబ్జాదారులకు మద్దతుగా రాయడం జర్నలిస్టులు తలదించుకునేలా రాయకూడదని, భూ కబ్జాదారుడు,మళ్లీ అదే స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తున్నాడని. గతంలో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 63/1లో అనేకమందికి బోగస్ పట్టా సర్టిఫికెట్లు తయారుచేసి పేద ప్రజల దగ్గర లక్షల్లో దండుకొని ప్రభుత్వ స్థలాన్ని అమ్ముకోవడం జరిగింది. అనేకమంది బాధితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసు వారు రెవెన్యూ సమస్య, కాబట్టి మేము ఏమి చేయలేమని బాధితులకు చెప్పడంతో వారు ఏమి చేయలేక కట్టిన డబ్బులు రావడం లేదని. స్థలం చూపించడం లేదని. మరి వీరికి న్యాయం ఎవరు చేస్తారో అని ఎదురుచూస్తున్నారు. బాధితులను పిలుచుకొని మీరు ఎవరికైనా చెప్పినా,పోలీస్ కేసు పెట్టిన మీకు కట్టిన డబ్బులు ఇవ్వను గజం స్థలం జాగా మీకు ఇవ్వను అని బెదిరింపులు చేయడం జరిగిందని మరి కొంతమందిని, ఒక దగ్గర స్థలం చూయించి డబ్బులు తీసుకొని మరోచోట మంచి స్థలం చూపిస్తానని కొంతమంది బాధితులను ముప్పు తిప్పల పాలు చేస్తున్న పాశం మల్లేష్, తన కొడుకు సంతోష్ , పై అధికారులు ఇప్పటికైనా పూర్తి సమాచారం తెలుసుకొని ల్యాండ్ గ్రాఫింగ్, కేసు లేదా పిడి ఆక్ట్, కేసు నమోదు చేయాలని అనేకమంది బాధితులు ఎదురుచూస్తున్నారు.

ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ బీజేపీదే

400 స్థానాలతో మూడోసారి మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు తథ్యం

రాష్ట్రంలోనూ టీపీఎల్(తెలంగాణ పొలిటికల్ లీగ్) స్టార్టయ్యింది

కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం దూసుకుపోతోంది

కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు.

17 సీట్లను గెలిచి టీపీఎల్ కప్‌ను గెలవబోతున్నం

అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్‌పై తీవ్రమైన ప్రజావ్యతిరేకత మొదలైంది

రైతులు కొనుగోలు కేంద్రాల్లో వడ్ల రాశులు పోసి ఎదురు చూస్తున్నా పట్టించుకోవడం లేదు.

దొంగ హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ లైసెన్స్‌ను రద్దు చేసేందుకు జనం సిద్ధమైనరు

ఇదిగో నా ప్రోగ్రెస్ రిపోర్ట్....కరీంనగర్ జనం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిందేమిటి?

మోదీలేని దేశాన్ని ఊహించుకోగలమా?

కరీంనగర్ లో బీజేపీ బంపర్ మెజారిటీతో గెలిపించి మీ దమ్ము చూపించండి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన సంజయ్

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 13(వాయిస్ టుడే): "ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. ఒకవైపు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగింది. మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నయ్... ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400ల స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నరు..."అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. "కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగినం. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినయ్. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్. అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నాం.. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నాం"అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనేనాథుడే లేరన్నారు. తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను కూడా ప్రజలు రద్దు చేయబోతున్నారని అన్నారు. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ ఎన్నికలను క్రికెట్ తో పోలుస్తూ.హాట్ కామెంట్స్ చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోంది. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారు.. వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరు. ఇయాళ దేశమంతా క్రికెట్ లో ఐపీఎల్ జోష్ నడుస్తోంది. క్రికెట్లోనే కాదు.. రాజకీయాల్లో కూడా ఐపీఎల్ మ్యాచ్ నడుస్తోంది. ఇండియా పొలిటికల్ లీగ్ మ్యాచ్ నడుస్తోంది. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో నిలిచింది. అటువైపు ఐఎన్డీ కూటమి టీం బరిలో ఉంది. గుంట నక్కల పార్టీలన్నీ ఒక్కటై కూటమిగా బరిలో దిగింది. ఆ కూటమిని మోదీ టీం చిత్తు చిత్తుగా ఓడించి 400 పాయింట్లతో కప్ గెలవబోతున్నరు. దేశంలో ముచ్చటిగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నరు. అట్లాగే తెలంగాణలో కూడా తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) గేమ్ ప్రారంభమైంది. ఇందులో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం బరిలో దిగింది. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు పోటీ పడుతున్నయ్. ఈ గేమ్ లో కిషన్ రెడ్డి టీంలో నేను, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాధవీలత, గోమాస శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్ రెడ్డి, బీవీ పాటిల్, సైదిరెడ్డి, వినోద్ రావు, బూర నర్సయ్యగౌడ్, నగేశ్, భరత్ సహా 17 మంది సభ్యులం ఉన్నం. మ్యాచ్ జోరుగా నడుస్తోంది. కానీ కాంగ్రెస్ కు ఇంకా ఆటగాళ్లే దొరకడం లేదు.. బీఆర్ఎస్ టీం సభ్యులున్నా నిరాశ, నిస్పృహల్లో ఉన్నరు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ టీం అత్యధిక మెజారిటీతో ఐపీఎల్ కప్ ను గెలవబోతున్నం. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నరు. రైతులు అరిగోస పడుతున్నరు. మొన్నటిదాకా పంట నష్టపోయి బాధపడ్డరు.. ఇప్పుడు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రాశులు పోసినా కొనే నాథుడు లేక అల్లాడుతున్నరు. తాలు, తరుగు, తేమ పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా సర్కార్ పట్టించుకోవడం లేదు.. వడ్లకు కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతోంది. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొంటామని మోసం చేశారు. రూ.3 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని దగా చేసింది. రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోవడంతో రైతులను బ్యాంకర్లు డిఫాల్టర్లుగా ప్రకటించాయి. రైతులకు అప్పులు కూడా పుట్టడం లేదు. రైతులు బతికేదెలా? అందుకే రైతులంతా కాంగ్రెస్ పై కసితో ఉన్నరు. అట్లాగే మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు నెల నెలా రూ.2,500లు ఇస్తామని హామీ ఇచ్చారు.. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నరు. ఇల్లులేని వాళ్లందరికీ జాగాతోపాటు రూ.5 లక్షల నగదు సాయం చేస్తామన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల భరోసా సాయం చేస్తామన్నారు. ఎక్కడైనా ఇచ్చారా? మరి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఏం చేయాలే ?

నేను కాంగ్రెస్ హామీలేమైనయని ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటై నాపై దుష్ప్రచారం చేస్తున్నరు. కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్ల విస్తరణ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా తీసుకొస్తే మేమే చేశామని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటున్నాయంటే వాళ్లు ఎంతటి అబద్దాల కోరులో అర్థం చేసుకోండి. నేను ఎంపీగా ఉన్నప్పుడే నిధులు తీసుకొచ్చి ప్రధానితో జాతీయ రహదారుల విస్తరణ పనులు నేను ప్రారంభిస్తే నావల్లే అయ్యిందని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేసుకుంటున్నడంటే ఏమనాలే ? కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులియ్యకుంటే కొత్తగా వచ్చి సేత బంధన్ స్కీం నుండి కేంద్రం నుండి మొత్తం నిధులు తీసుకొచ్చి ఆర్వోబీ పనులు చేపడుతుంటే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టుకున్నరు. తెలంగాణ మొత్తానికి సీఆర్ఐఎఫ్ నిధులు ఎన్ని వచ్చాయో అందులో సగానికిపైగా నిధులు కరీంనగర్ కే తీసుకొచ్చిన ఘనత మాదే. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే నేను నిలదీసిన. లేఖలు రాసి మళ్లీ ఆ నిధులను జమ చేయించిన. మరి అపర మేధావి ఎందుకు కేసీఆర్ ను ప్రశ్నించలే. నేను ఇవన్నీ మాట్లాడుతుంటే ఇక్కడున్న మంత్రి (పొన్నం ప్రభాకర్) అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. బండి సంజయ్ ఏం చేసిండు. శ్వేత పత్రం ప్రకటించాలని అంటున్నడు. నేను చేసిన అభివృద్ధిపై బుకలెట్ ముద్రించి ఇంటింటికీ పంపించిన, అయినా మాట్లాడుతున్నడంటే ఏమనాలే. కరీంనగర్ ప్రజలు ఆశీర్వదించి నన్ను ఎంపీగా గెలిపిస్తే కేసీఆర్ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన పోరాడిన. ఇయాళ కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోయిందంటే. అది బీజేపీ చేసిన పోరాటాల ఘనతే. నా గుండెలో స్టంట్ ఉన్నా రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళల పక్షాన ఉద్యమాలు చేసిన.1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచిన. నేను నిరుద్యోలు, ఉద్యోగుల పక్షాన కొట్లాడితే నాపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా ఏనాడూ భయపడలే. నేనడుగుతున్న కాంగ్రెస్ నేతలు గత ఐదేళ్లలో ఎన్నడైనా పోరాటాలు చేశారా? నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగుల పక్షాన ఏనాడైనా ఉద్యమాలు చేశారా? దళిత బంధు, దళిత సీఎం హామీ కోసం కొట్లాడింది బీజేపీ. పోడు భూములకు పట్టాల కోసం యుద్ధం చేసింది బీజేపీ. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రగతి భవన్ పై దాడి చేస్తామని కేసీఆర్ వార్నింగ్ ఇచ్చి అమలయ్యేలా చేసింది బీజేపీ.మరి కరీంనగర్ లోని ఇద్దరు మాజీ ఎంపీలు ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలే. ఇక బీజేపీ విషయానికొస్తే 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ కు స్వతంత్ర్యం కల్పించింది మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసింది బీజేపీ. రామ మందిరాన్ని నిర్మించిన పార్టీ బీజేపీ. రాముడు కాంగ్రెసోళ్లకు, బీఆర్ఎసోళ్లకు దేవుడేనట. మరి అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం వాళ్లు ఎన్నడైనా కరసేవ చేశారా? బలిదానాలకు సిద్ధమయ్యారా? కరసేవ చేసి బలిదానం చేసిన ఏకైక పార్టీ బీజేపీ. హిందూ సమాజంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ ను ప్రకటించినప్పుడే.వాళ్ల కుట్రలు ఏందో ప్రజలు అర్థం చేసుకోవాలి. హిందూ సమాజమంతా ఏకమై బుద్ధి చెప్పాలి.హిందూ ధర్మ రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నది బీజేపీయే. బీజేపీని గెలిపించకపోతే. హిందూ ధర్మ రక్షణ కోసం పోరాడే వాళ్లే ఉండరనే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. అట్లాంటప్పుడు కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేస్తే మురిగిపోయినట్లే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది చేసింది బీజేపీయే. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు రక్షణగా నేనుంటా. మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటా. మోదీ మళ్లీ ప్రధాని కాకపోతే ఈ దేశం పరిస్థితి ఎట్లా ఉందో ఒక్కసారి ఆలోచించండి ఓటేయాలని కోరుతున్నా అన్నారు. మీరు కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే మోదీకి నా ఓటేసి ప్రధానిని మళ్లీ చేసుకుందాం. కార్యకర్తలంతా ఈ విషయాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి బీజేపీని అత్యధికంగా గెలిపించి కరీంనగర్ దమ్ము చూపాలని కోరుతున్నా అన్నారు.

ఘనంగా దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

కరీంనగర్ ఏప్రిల్ 13(వాయిస్ టుడే)మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం తో పాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్రెడ్డి ,ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులం నివాళులు అర్పిస్తున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్గా ,ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వ్యక్తి అని, తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశాడని, ప్రజా సమస్యల మీద అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న శ్రీధర్ బాబు పలు పదవులను చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచినారని, శ్రీపాద రావు ఆదర్శంగా తీసుకొని మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఉన్న శ్రీపాద రావు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని స్నేహశీలి, మృదుభాషి పేరున్న శ్రీపాద రావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తు, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్ ,మాదాసు శ్రీనివాస్, షహిన్షా, ఎజ్రా, గడప అజయ్, మంద మహేష్, గన్ను మహేందర్ రెడ్డి, స్వప్నశ్రీ, సిరికొండ శివప్రసాద్, దిండిగాల మధు ,మూల జైపాల్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్,, నదీమ్, బాసెట్టి కిషన్ ,మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత ,పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, ఆసిఫ్, అక్బర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తండ్రి జ్ఞాపకార్థం "స్పోర్ట్స్ ఫెస్ట్ " నిర్వహణ

కరీంనగర్ టౌన్, ఏప్రిల్13(వాయిస్ టుడే): హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ గాయత్రీ నగర్ లోని "బాల కుటీర్" లో ఉంటూ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు" స్పోర్ట్స్ ఫెస్ట్" గత ఐదు రోజుల నుండి వివిధ రకాల ఇండోర్ గేమ్స్ ను ఆడిపించడం జరిగిందని అందులో గెలుపొందిన 24 మంది విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మా తండ్రి ధనపురి బాలరాజు వర్ధంతిని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజేతలందరికీ మెమంటో మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ధనపురి సత్యమ్మ, శ్రీ నయన్ పటేల్ చెస్ కోచ్ కనకయ్య మరియు ట్రైనర్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంచార్జీ ఎంపీపీకి సన్మానం

రామడుగు ఏప్రిల్ 13 (వాయిస్ టుడే): రామడుగు మండల కేంద్రంలో ఇటీవలే మండల పరిషత్ ఇంచార్జీ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన పూరెల్ల గోపాల్ గౌడ్ ను ఆలిండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బి రెడ్డి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, నీలం లక్ష్మీరాజ్యం, రాజమౌళి, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏఎన్ఎం ఎండి ఆసియా ఆకస్మిక మృతిపై ఆర్ బి ఎస్ కే సంతాపం

కరీంనగర్ ఏప్రిల్ 13(వాయిస్ టుడే)ఆర్ బి ఎస్ కే దేవరకొండలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎండి. ఆసియా బేగం బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మిక మరణం పై తెలంగాణ ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు.. . మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి ప్రభుత్వం తరఫున పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆర్బిఎస్కే లో పనిచేసే ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని గత ఎనిమిదేళ్ల నుండి కోరుచున్నా, గత ప్రభుత్వంస్పందించలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన ఆర్.బి.ఎస్.కె ప్రధాన సమస్యలను పరిష్కరించాలన్నారు.

మంగళపల్లి రత్నగిరి మాణిక్యపూర్ గాంధీనగర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ : సీఐ ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చ్ 13: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోకసభ ఎన్నికల సందర్భంగా ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళపల్లి, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్య పూర్ గ్రామాల యందు లోకసభ ఎన్నికలు ముందస్తుగా సజావుగా జరుగుట గురించి ఎలాంటి ఆవాంఛనీయమైన సంఘటనలు జరగకుండ ముందస్తుగా పారా మిలిటరీ సెంట్రల్ ఫోర్స్ CRPFతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. గ్రామాల యందు ఎన్నికల సమయంలో ఎవరైనా ప్రజలను ఇబ్బంది పెట్టినచో భయభ్రాంతులకు గురిచేసిన, ఓటు హక్కు వినియోగించుకోకుండా భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోబడును ప్రజలు ఓటును హక్కును నిర్భయంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోగలరు. ముఖ్యంగా గ్రామాల యందు మత్తు పానీయాలు బెల్టు షాపులు గంజాయి, గుట్కా లాంటి అమ్మినచో వారిపై ఎలక్షన్ నిబంధనల ప్రకారంగా చటారీత్యా చర్యలు తీసుకోబడును. రౌడీషీటర్స్, ట్రబుల్ మంగర్స్ ప్రజలను ఇబ్బంది పెట్టినచో సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించగలరని ఎస్సై నీలోజ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

వాయిస్ టుడే
జగత్తు - మీదేక్షేత్రం
హైదరాబాద్
ఆదివారం, 14 ఏప్రిల్ 2024

హనుమాన్ స్వాములకు అన్నదానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 13: బోయినిపల్లి మండలం నీలోజిపల్లిలో హనుమాన్ మాలాధారణ స్వాములకు శనివారం కూస మహేందర్-రమ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కూస నర్సయ్య,వుల్లూరి శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా దాదాపు 40 మంది ఆంజనేయ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

శ్రీరాములవారికి అభిషేక కార్యక్రమం

చందుర్తి వాయిస్ టుడే న్యూస్ ఏప్రిల్ 13:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో అయ్యాచితుల పవన్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరాముని ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శనివారం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారికి, శ్రీరాముల వారికి పంచామృతులతో అభిషేక కార్యక్రమ మహా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయే చేతుల వన్ షేర్ మాట్లాడుతూ ఉగాది నుండి శ్రీరామనమ్మ వరకు జరిగే శ్రీరాముని ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు శనివారం రోజున మా ఇంట్లో ఉన్నటువంటి శ్రీరాముని వచ్చావా మూర్తులకు శనివారం రోజున హనుమాన్ భక్తులు స్వాముల ఆధ్వర్యంలో పంచామృతలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈనెల 17 శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం నిర్మాణం కోసం మొదలైన విరాళాల సేకరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 13:స్వర్గీయ మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి కుమారుడు నేవూరి సురేందర్ రెడ్డి జ్ఞాపకార్థం సురేందర్ రెడ్డి సతీమణి నేవూరి ప్రమీల ఆమె కూతురు నేవూరి సౌజన్య రెడ్డి ఆలయ పునర్ నిర్మాణం కోసం వీరు 50,000 అక్షరాల యాభై వేల రూపాయలు విరాళంగా అందజేశారు. శనివారం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్ నిర్మాణం కోసం విరాళం అందించారు. వీరి పేరు ఆలయ నిర్మాణం జరిగిన తరువాత వీరి కుటుంబ సభ్యుల పేర్లను శిలాఫలకం పై ముద్రిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం నకు అన్న ప్రసాన కోసం వచ్చిన హైదరబాద్ లో స్థిర పడ్డ ఎల్లారెడ్డి పేట కు చెందిన ముప్పవరం ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులు 10,116 అక్షరాల పది వేల నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చారు.అదే విధంగా ప్రీతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమరేందర్ రెడ్డి ,సాయి బాబా ఆలయ అర్చకులు గుండయ్య శర్మ లు సైతం విరాళంగా అందజేశారు.మొదటి రోజు సేకరించిన విరాళం రూపాయలు సుమారు లక్ష రూపాయల వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేష్ గౌడ్,కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్, బండారి బాల్ రెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్,లింగాల దాసులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్

కరీంనగర్ ఏప్రిల్ 13(వాయిస్ టుడే)హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా మల్లికార్జున స్వామి అఖిలభారత మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం చారిటబుల్ ట్రస్టు కొమరవెల్లి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్ర భవనం నిర్మాణం కొరకు ఒక కోటి 25 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు సహాయ సహకారాలు తెలంగాణ చరిత్ర దినపత్రిక ద్వారా సామాసిక్స్ టీవీ ఛానల్ చైర్మన్ గా తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను మేనిఫెస్టోలను ప్రజలకు చేరవేసేలా కృషి చేసినందుకు తెలంగాణ రాష్ట్రంలో తగిన ప్రాధాన్యత స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ కానివ్వండి మరియు మున్నూరు కాపు కార్పొరేషన్ అవకాశం ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది సత్రం ఉప్పు పద్మ రవీందర్ పటేల్ దంపతులు మున్నూరు కాపు సత్ర భవనం కొరకు భూమి విరాళంఇచ్చినందుకు 1000 గజాలు భూమి విరాళాలు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పటేల్ దానం నాగేందర్ శాసనసభ్యులు మంత్రి కొండ సురేఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు ఉప్పు రవీందర్ పటేల్ కు తెలిపారు అదేవిధంగా తమ ప్రభుత్వం తరఫున తప్పకుండా ఒక కోటి 25 లక్షల రూపాయలు సత్రం నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు మున్నూరు కాపు కుల బాంధవులకు చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ మెంబర్స్ ప్రవీణ్ పటేల్ మురళి పటేల్ మల్లేష్ పటేల్ సుజాత పటేల్ రోహిత్ పటేల్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

రాజీలేని పోరాటాల సారధి టిఎస్ యూటీఎఫ్

రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్

తొర్రూరు, ఏప్రిల్ 13 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ , విద్యారంగా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ అన్నారు. శనివారం టిఎస్ యూటీఎఫ్ 11 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం తొర్రూరు మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి కె భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహాస్వామి ఉద్యమ పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగం రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ హాజరై మాట్లాడుతూ, ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, కులాలు, మతాల అంతరాలను అధిగమించి రాష్ట్రం లోని ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో చారిత్రక అవసరంగా ఏర్పడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) లక్ష్యాలు, ఆశయాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) పురోగమిస్తున్నదని అన్నారు. హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో దశాబ్ద కాలంగా సేవలందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సంఘం టిఎస్ యూటీఎఫ్ అని వారు అన్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే రాష్ట్ర కేంద్రంలోనీ రవీంద్రభారతి లో వేలాది మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించి కొత్త రాష్ట్రం లో ప్రభుత్వ విద్యారంగం ఎలా బలోపేతం చేయాలి, ప్రజలు కోరుకుంటున్న విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలనీ ఆనాటి విద్యా శాఖ మంత్రికి, విద్యా వేత్తల సమక్షంలో తెలంగాణ విద్యా రంగం పై డాక్యుమెంట్ ను విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, పొందే హక్కు ప్రజలదనీ "ఊరి బడి బాగుకై కదలండి " అంటూ 2015 లో రాష్ట్రవ్యాప్తంగా విద్యాయాత్ర చేసి ఐదు వేలకు పైగా గ్రామాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించుకునేలా ప్రజా చైతన్యం గావించామన్నారు. ఆనాటి ప్రభుత్వం సహకరించకుండా ఉపాధ్యాయుల ఉత్సాహాన్ని నీరుగార్చింది. నూతన రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ ఎటువంటి మార్పు రాకపోవడంతో ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి గురి చేసిన సందర్భంలో పోరాటమే శరణ్యమని ఒంటరిగా మరియు ఐక్య ఉద్యమాలను నడిపిస్తూ 2020 మార్చ్ 13న అసెంబ్లీ ముట్టడి చారిత్రాత్మకంగా నిర్వహించడంలోనూ, పిఆర్సి సాధన కోసం 20 20 డిసెంబర్ 29న మహా ధర్నా నిర్వహించడం లో చురుకైన పాత్ర టీఎస్ యుటిఎఫ్ పోషించిందన్నారు. పిఆర్సి నివేదికలోని అసంబద్ధాలను కూలంకషంగా వివరించి 30 శాతం ఫిట్మెంట్ ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి కల్పించడంలో, జీవో నెంబర్ 317 విడుదల చేసినప్పుడు స్థానికత పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగుల విభజనలో స్థానికతకు చోటు లేకపోవటాన్ని ముందుగా ప్రశ్నించింది,, పెద్ద ఎత్తున పోరాటాలు చేసింది టీఎస్ యుటిఎఫ్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న రాజులేని పోరాటాలు పాలకుల ఆగ్రహానికి గురై 2019 నుండి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆన్ డ్యూటీ సౌకర్యం నిలిపివేసిన, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పత్రికల్లో వార్తలు రాసి బెదిరించిన భయపడకుండా, పాలకులకు సరెండర్ కాకుండా నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన నికరంగా నిలబడి పోరాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయని, ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, వివిధ మండలాల బాధ్యులు యు. వెంకటేశ్వర్లు, గుర్రం శేఖర్, కె .యాకయ్య, కె. వంశీ కృష్ణ, ఓ. చైతన్య , జంపన్న, ఎం. శ్రీనివాస్ రెడ్డి, పిఎన్ స్వామి, కె. లింగరాజు, ఆర్ విజయ్ కుమార్, చిరంజీవి, ఎండి నాగుల్ మీరా, జి వనజ, ఎ అజయ్, జనార్దన్, రవి, వెంకన్న , రాజన్న, ఇ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల దృశ్య కేంద్ర బలగాల కవాతు

మునగాల ఏప్రిల్ 13 (వాయిస్ టుడే) రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మునగాల మండల కేంద్రంతో పాటు అత్యంత సమస్య ఆత్మక గ్రామాలైన ఆకుపాముల, తాడువాయి గ్రామాలలో మునగాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి రామకృష్ణారెడ్డి మునగాల మండల ఎస్సై వి అంజిరెడ్డి ల ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో (ఫ్లాగ్ మార్చ్) కవాతు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ మార్పుకై పోరాడిన జార్జిరెడ్డి

తొర్రూరు , ఏప్రిల్ 13 వాయిస్ టుడే : భారతదేశంలో అమలవుతున్న బ్రిటిష్ వలస కాలం నాటి విద్యా విధానాన్ని సమూలంగా మార్చి శాస్త్రీయ విద్యాసాధనకై పోరాడి ప్రాణాలర్పించిన జార్జిరెడ్డి ఆశయ సాధనకై పాటుపడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.నాడు వలసవాద విద్యా విధానానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి విప్లవోద్యమంబాటలో నడిచిన ఉస్మానియా అరుణతార న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన జార్జిరెడ్డి 1972 ఏప్రిల్ 14న హిందూ మతోన్మాదులైన ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ చేతిలో మరణించారని అన్నారు. జార్జిని భౌతికంగా నిర్మూలిస్తే ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ఆదిలోనే తుంచి వేయచ్చని కలలుగన్న మతోన్మాద శక్తులకు దీటుగా తెలుగు రాష్ట్రాలలో పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థుల హక్కుల కోసం మహోన్నతమైన పోరాటాన్ని నిర్మించారని అందుకు జార్జి త్యాగం ఒక స్ఫూర్తిగా నడిపించిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మధ్యయుగాల కాలం నాటి మూడ అందవిశ్వాసాలను పునరుద్ధరిస్తూ శాస్త్రీయ భావాలను సైన్స్ ఆవిష్కరణలను గుర్తించటానికి నిరాకరించే విద్యను తీసుకొస్తున్నారని విమర్శించారు. దేశం కోసం పోరాడిన భగత్ సింగ్,చంద్రశేఖర్ లాంటి వీరులను న్యూటన్, ఐన్స్టీన్, జగదీష్ చంద్రబోస్ లాంటి సైంటిస్టులను ఆర్యభట్ట , బ్రునో,గెలీలియో లాంటి ఖగోళ శాస్త్రవేత్తల ఆవిష్కరణలను కొట్టి పారేసే విధంగా ఆర్ ఎస్ ఎస్ విద్యా విధానంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించిన మౌలిక వసతులను కల్పించడంపై దృష్టి పెట్టకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు లక్ష్మణ్, రాము ,కుమార్ ,దేవేందర్ , శేఖర్ ,లక్ష్మణ్ ,మహేందర్ , సిద్దు, బాలు , భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాటేడులో ఘనంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

తొర్రూరు, ఏప్రిల్ 13 వాయిస్ టుడే : అత్యంత ప్రాశస్త్యమైన అతి ప్రాచీనమైన 11వ శతాబ్ది కాకతీయుల కట్టడాలు మాటేడు గ్రామ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి, శ్రీ రాధా వేణుగోపాలస్వామి వారి ఆలయాల్లో ప్రతి సంవత్సరం ఉగాది మొదలుకొని శ్రీరామ నవమి వరకు ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి 10.30 గంటలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి యొక్క కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేకంగా సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు నూతన పంచలోహ శివపార్వతుల విగ్రహాలను సంప్రోక్షణ, అభిషేకాలు చేపించి, గ్రామంలో ఊరేగించి దేవతామూర్తులకు కళ్యాణం జరిపించి దేవాలయానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం కన్యాదాతలు సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు, కలువకొలను ఝాన్సీ నరేన్ రాజు దంపతులు, దుర్గరాజు లక్ష్మి బాపేశ్వరి రజనీకాంత్ దంపతులు వ్యవహరించారు. కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు రమేష్ శర్మ ,శివశర్మ ,శ్రీనివాస్ శర్మ, శ్యామ్, క్రాంతి నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. ఉగాది నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో చండీ గణపతి మరియు నవగ్రహల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఏప్రిల్ 10,11,12 తేదీలలో మూడు రోజులపాటు అద్భుతంగా వేద బ్రాహ్మణులచే, యజ్ఞయాగాదులచే నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని దాతలుగా కలువకొలను కళావతి స్వరాజ్యం రాజు, ఇందిరా దేవి జనార్దన్ రాజు, అరుణాదేవి సురేందర్ రాజు, దుర్గరాజు సరోజినీ దేవి నరసింహారావు, ముత్యం గౌరీ రాములు, బోల్లం సుగుణ వెంకన్న గ్రామంలోని భక్తులు తండోపతండాలుగా వచ్చి నూతనంగా ప్రతిష్ట చేసిన విగ్రహాలకు జలాభిషేక, ధాన్యాభిషేక , పూలాభిషేక కార్యక్రమాలు నిర్వహించి తరించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ ఎండోమెంట్ అధికారి కవిత, దేవాలయ ఈఓ వేణుగోపాలచారి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, లేగల వెంకట్ రెడ్డి, శాంతా, సీతారాములు, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ రాజు, నరసింహ రెడ్డి, మహంకాళి రమేష్, కొమరారెడ్డి, సముద్రాల శ్రీనివాస్, అమృతరెడ్డి ,తాళ్ళ బుచ్చయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పైపు లైన్ పనులను త్వరగా పూర్తి చేయండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ 13 ఏప్రిల్ (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులతో కొనసాగుతున్న పైప్ లైన్ ఏర్పాటు పనులను శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి పైపులైను ఏర్పాటు పనులను త్వరగా పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని 30, 31 వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం శ్యాయంపేట తో పాటు 53, 54 డివిజన్ ల పరిధి లోని కరీంనగర్ మెయిన్ రోడ్డు, గోపాల్ పూర్ జంక్షన్ పాతర్ల వీధి, కాజీపేట ప్రాంతంలోని మడికొండ మెయిన్ రోడ్డు, సోమిడి ఏరియాల్లో కొనసాగుతున్న పైపులైను నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ శాయంపేట ప్రాంతంలో మూడు రోజుల్లోగా పైప్ లైన్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఇంటర్ కనెక్షన్ పనులలో వేగం పెంచాలని, నీటిసరఫరా కు సంబంధించిన సమస్యల పరిష్కారం ఏర్పడితే అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించి ఇబ్బందులు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ లు సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్ ఏఈలు హరి కుమార్ విజయలక్ష్మి మేనక వెంకటేశ్వర్లు రామన్న వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న 70 మంది అక్రమార్కుల ఇల్లు, ఆఫీసులో పోలీసుల తనిఖీలు

23 మందిపై కేసులు నమోదు

భారీగా నగదు, బంగారం, ప్రాంసరీ నోట్లు, డాక్యుమెంట్లు, చెక్ బుక్ లు, వ్యవసాయ పాస్ బుక్కులు స్వాధీనం చేసుకున్న కామారెడ్డి జిల్లా పోలీసులు...

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 14 వాయిస్ టుడే: జిల్లాలో అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి కేంద్రాలపై పోలీసుల దాడులు ముమ్మర తనిఖీలు విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీల ద్వారా అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు కామారెడ్డి ఎస్ పి సింధు శర్మ తెలిపారు.70 రైడ్స్, 23 కేసులు నమోదు, 49 లక్షల 58000, 157 గ్రాముల బంగారం,315 ప్రాసరి నోట్లు, 63 ల్యాండ్ డాక్యుమెంట్స్ 24 అగ్రికల్చర్ ల్యాండ్ డాక్యుమెంట్లు, 25 చెక్స, పట్టా పాస్ బుక్కులు మరియు కాళీ ప్రామిసరీ నోట్స్, నోట్స్ బుక్స్ ను మరియు ఇతర డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందిని,జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు, మోసపూరిత మాటల ద్వారా మరికొందరు వ్యాపారులు అమాయక ప్రజలను చూసి ఆర్థిక సహాయం చేస్తామని తెలుపుతూ వారి వద్ద నుండి ఇల్లు మరియు ప్లాటు వ్యవసాయ భూముల దస్తావేజులను తీసుకొని అప్పులు ఇస్తున్నారు. తిరిగి డబ్బులు చెల్లించాలని అధిక వడ్డీ రేట్ల లెక్కలు చూపుతూ చెల్లించలేని పరిస్థితులను తీసుకువస్తూ వారి ఆస్తుల దస్తావేజులను జప్తు చేసుకోవడం జరుగుచున్నది. ఇలా వ్యాపారం చేస్తున్నారు అని అనుమానం/ సమాచారం ఉన్న వ్యాపారులందరిపై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు చేయడం జరిగింది. తనిఖీలలో పట్టుబడ్డ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ఇలాంటి అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 70 రైడ్స్ చేయడం జరిగింది అందులో 23 కేసులు నమోదు చేయబడినవి. దీనిలో భాగంగా 49 లక్షల 58000, 157 గ్రాముల బంగారం,315 ప్రాసరి నోట్లు, 63 ల్యాండ్ డాక్యుమెంట్స్ 24 అగ్రికల్చర్ ల్యాండ్ డాక్యుమెంట్లు, 25 చెక్స, పట్టా పాస్ బుక్కులు మరియు కాళీ ప్రామిసరీ నోట్స్, నోట్స్ బుక్స్ ను మరియు ఇతర డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక ఎంతోమంది బాధితులు కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాలనే ఉద్దేశంతోనే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మోసపూరిత వ్యాపారులపై దాడులు చేయడం జరిగింది, చట్ట వ్యతిరేక చర్యలు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిహెచ్ సింధు శర్మ అక్రమార్కులను హెచ్చరించారు. – కామారెడ్డి జిల్లా సదాశివల మండలంలోని పటానికి చెందిన ప్రభాకర్ ఇంట్లో తనిఖీ చేయగా బంగారం నగదు విలువైన డాక్యుమెంట్స్ అక్రమ పద్ధతిలో ఉన్నాయని స్వాదులపరచుకున్నట్లు తెలిపారు. అప్పులు ఇస్తూ అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న సదాశివ నగర్ కు చెందిన ప్రభాకర్ ఇంట్లో తనిఖీ చేసి సంబంధిత డాక్యుమెంట్స్ మరియు 49,58,140/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

భారతీయుల విశ్వాస పవిత్ర గ్రంధం భారత రాజ్యాంగం

న్యాయవాదుల సంఘము సూర్యాపేట అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి సూర్యాపేట జిల్లా: మనదేశంలో పుట్టిన ప్రతి పౌరుని కి అన్ని విధాలా విద్య ఉద్యోగ, అభివృద్ధి, సంక్షేమం, సమాన హక్కులు అవకాశాలు కల్పించిన ఏకైక –భారతీయుల విశ్వాస గ్రంధం భారత రాజ్యాంగం అని ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈరోజు తెలంగాణ యస్సి మహిళా డిగ్రీ కళాశాల బాలెంల లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ అధ్యక్షతన డాక్టర్ అంబేద్కర్ జయంతి జరిగింది. ముఖ్యఅతిథి గా పాల్గొన్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు అంబేద్కర్ ని స్ఫూర్తి గా తీసుకొని మంచి చదులు చదివి జ్ఞానవంతులు కావాలని చెప్పినారు. ఈకార్యక్రమంలో పూర్వ ప్రభుత్వ న్యాయవాది తళ్లమల్ల హసేన్, న్యాయ సేవ సంస్థ సభ్యులు మారపాక వెంకన్న, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకట రత్నం, న్యాయవాది, వ్యక్తిత్వ వికాస నిపునులు కోక రంజిత్, మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారు అమ్మవార్లతో కలిసి ఘనంగా సూర్యప్రభ వాహనంపై గిరిప్రదక్షణ

ఎర్రుపాలెం, (వాయిస్ టుడే ప్రతినిధి) ఎర్రుపాలెం మండలం జమలాపురం నందు తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం కల్యాణ దాముడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు నేడు కళ్యాణమూర్తి గాను, లోక పావనీలు అయినా శ్రీ అలివేలుమంగా పద్మావతి అమ్మవారు పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలు గా అలంకరించుట జరిగినది. ఆదిదంపతులును వధూవరులుగా ఉన్న అలంకరణను చూసి భక్తులు తన్మయత్వం చెందినారు. ప్రాతః కాలము సుప్రభాత సేవ సహస్రనామార్చన వంటి నిత్య కార్యక్రమములు తో పాటు యజ్ఞశాల యందు ఆవాహిత దేవత హోమములు మరియు అనుష్టానములు, గోపూజ, వంటి వైదిక ప్రక్రియలు నిర్వహించినాము. శ్రీవారి ఉత్సవములో ప్రత్యేకంగా గత నాలుగు రోజులుగా విశేష కార్యసిద్ధికి, నూతన సంవత్సరము అందరికీ సకల శుభాలు కలుగజేయాలననే ఆకాంక్షతో ఋగ్వేద హవనం, సప్తాహ్నికంగా దీక్షతో ఆలయ వేద పండితులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పరిసమాప్తి చరిత్ర శుద్ధ అష్టమి తేదీ. 16.04.2024న మహా పూర్ణాహుతితో ముగియనున్నదని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ తెలిపినారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పరమానందం భరితులైనారు విచ్చేసిన భక్తులకు విశేషముగా అన్నదానము నిర్వహించినాము. సాయంత్రం 6 గంటలకు స్వామి వారు అమ్మవార్లతో కలిసి సూర్యప్రభ వాహనంపై గోవింద నామస్మరణల మధ్య మంగళ వాయిద్యంలో నడుమ కోలాట భజనల నడుమ ఊరేగింపుగా గిరిప్రదక్షిణ గావించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు , వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఉప్పల వెంకట జయదేవ శర్మ, ఆలయ పర్యవేక్షకులు శ్రీమతి కె విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు విజయ దేవశర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది మరియు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి గిరిప్రదక్షిణ నందు శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం జమలాపురం వారు కోలాటం ఆడటం జరిగినది.

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతమై రాజకీయంగా ఎదగాలి

ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్

ఇల్లంతకుంట :తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగం మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులందరూ లక్షాధికారులుగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ ఆకాంక్షించారు. శనివారం మధ్యాహ్నం రాజన్న – సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో "ప్రకృతి పర్యావరణ సంస్థ" ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యరంగం అభివృద్ధి కోసం మరియు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు తెలుపుతున్న పథకాలను సద్వినియోగపరచుకొని మత్స్యకారులందరూ హార్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల భారీ నిధులతో దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం" లో భాగంగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం మరియు ఆ సంఘాలలో సభ్యులుగా కొనసాగుతున్న మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు అనేక పథకాలను అమలు జరుపుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. "ప్రకృతి పర్యావరణ సంస్థ" లాంటి స్వచ్ఛంద సంఘాలు మత్స్యకారులను లక్షాధికారులను చేసే దిశలో కొనసాగిస్తున్న కృషి ప్రశంసనీయమైనదని ఆయన అన్నారు.

తెలంగాణలోని మత్స్యకారులు చేపల పెంపకం విషయంలోనూ, పంపిణీ విషయంలోనూ సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక విధానాలను అలవరచుకోవాలని, ముఖ్యంగా విలువల జోడింపు (వ్యాల్యూ ఆడిషన్), చేపల శుద్ధి (ఫిష్ ప్రాసెసింగ్), మార్కెటింగ్ చేపల మరియు రొయ్యలకు సంబంధించిన పచ్చళ్ల తయారీలో అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు "ప్రకృతి పర్యావరణ సంస్థ" లాంటి స్వచ్ఛంద సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయని ఆయన కొనియాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ సాంప్రదాయ నీటి వనరులతో పాటు మిడ్ మానేర్, అన్నపూర్ణ ప్రాజెక్ట్ మల్కపేట రిజర్వాయర్ అప్పర్ మానేరు, లాంటి అనేక నీటిపారుదల ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగ పరుచుకొని మత్స్యకారులు ఆర్థికంగా మెరుగుపడేందుకు అందుబాటులో ఉన్న డ్యాములలో చేపలు పట్టుకుని ఆర్థికంగా ఎదగాలని ఈ అవకాశాలను వినియోగించుకోవా జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం సూచించారు.

కష్టపడ్డ కార్యకర్తకు కాంగ్రెస్ అండగా వుంటుంది: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించి ఆలేరు సత్తా చాటాలి: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి,మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిన బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాకతప్పదని అన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాకారాన్ని నెరవేర్చిన సోనియమ్మ కు మనమంతా ఋణపడి ఉండాలని సూచించారు.నూతన ప్రభుత్వం లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసుకున్నామని త్వరలో మిగిలిన ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పేదల కు ప్రతి ఒక్కరు అండ గా నిలవాలి

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు పెదగాని సోమయ్య

తొర్రూర్ ఏప్రిల్ 13 వాయిస్ టూడే: పేదల కు ప్రతి ఒక్కరు అన్ని విధాలుగా అండ గా నిలవాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య అన్నారు.పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ నగర్ కు చెందిన గార కృష్ణ,బొమ్మగాని సమ్మక్క లు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.30 సంవత్సరాలు గా ఆ కుటుంబాని కి అండగా నిలుస్తూ కుటుంబ సభ్యులు బొమ్మగాని యాకన్న,నర్సయ్య,గార.సాయిలు,ఉపేందర్,సాలయ్య లకు శనివారం 75 కేజీల చొప్పున రెండు కుటుంబ సభ్యుల కు ఒక క్వింటా యాబ్బై కేజీ ల బియ్యం,ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ సందర్భం గా మాజీ సర్పంచ్ లు పెదగాని కళావతి సోమయ్య లు మాట్లాడుతూ.,తాము రాజకీయాల లోకి వచ్చినప్పటి నుండి పేదల ను గుర్తించి అండ గా ఉంటూ అన్ని విధాలు గా ఆదు కొని,సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.తమ కు పదవి ఉన్న లేకున్నా పేదల కు అండ గా ఉంటున్నామన్నారు.ప్రతి ఒక్కరు పేదల ను గుర్తించి ఆదు కోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మనబోయిన వెంకన్న,పాల శ్రీనివాస్, యాకయ్య, నర్సయ్య, మల్లయ్య, వీరస్వామి, మల్లేష్, అనిల్, మహేష్ తదితరులు,పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ చూపుతా

పాలకుర్తి ఎంఎల్ఎ ఎం యశస్వినిరెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 13 వాయిస్ టూడే: పట్టణ అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ చూపుతానని పాలకుర్తి ఎంఎల్ఎ మామిడాల యశస్వినిరెడ్డి,తెలిపారు.మార్నింగ్ వాక్ లో భాగం గా శనివారం డివిజన్ కేంద్రం లోని యతిరాజారావు పార్కు ను ఎంఎల్ఎ సందర్శించారు. వాకర్స్,స్థానికుల తో తొర్రూర్ సమస్యల పై మాట్లాడారు.పార్కు లో ఏమేం సౌకర్యాలు కల్పించాలో ఆరా తీశారు.ఎంఎల్ఎ మాట్లాడుతూ.,పట్టణ వాసుల కు ఆహ్లాదాన్ని పంచేందుకు పార్కులు దోహద పడతాయని తెలిపారు.స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు,మూత్రశాలలు, మరుగు దొడ్లు,త్రాగు నీటి సౌకర్యం కల్పిస్తానని హామీ నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన కొద్ది రోజుల లోనే ఐదు గ్యారంటీల ను అమలు చేస్తుందని గుర్తు చేశారు.కేంద్రం లో సైతం కాంగ్రెస్ అధికారం లోకి రావాలంటే వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలన్నారు.కేంద్రం లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తే నే పేదల కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,మహిపాల్ రెడ్డి,వింజమూరి.సుధాకర్,గంజి ప్రసాద్ రెడ్డి,ఉపేందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లో మోసం.. తస్మాత్ జాగ్రత్త

వరంగల్ ఏప్రిల్ 13 (వాయిస్ టుడే) వరంగల్ జిల్లాలోని దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ఓ కస్టమర్‌కు అనుమానం వచ్చి చెక్ చేయగా.. పెట్రోల్ రాకముందే అమౌంట్ రీడింగ్ చూపిస్తుంది, కొద్దిసేపు తర్వాత పెట్రోల్ వచ్చింది. బంక్ యాజమాన్యం ప్రజలను మోసం చేస్తున్నారని.. సంబంధిత అధికారులు పట్టించుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

అక్రమంగా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల బియ్యం పట్టివేత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆండాలమ్మ కాలనీలో అక్రమంగా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు ఎన్టీఆర్ నగర్ కు చెందిన సిరిగిరి బద్రి, వస్త్రం శంకర్ ఆటోలో బియ్యాన్ని తీసుకెళు ్తండగా పట్టుబడ్డారు. ఈ మేరకు పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సుబ్బారావు తెలిపారు.

అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి టు టౌన్ పరిధిలోని కాల్ టెక్స్ ఏరియా లో అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం రాత్రి పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మహమ్మద్ ఉబేద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్సై రమేష్ తెలిపారు.

డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 3723 కేజీల నిషేధిత గంజాయి దహనం

9 కోట్ల 31 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిని దహనం చేయడం జరిగింది : ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్13) జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని ఈ రోజు హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది.ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు.అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు.కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు తో డిఎస్పీలు రెహమాన్,సతీష్ కుమార్ మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు

సూర్యాపేట ,ఏప్రిల్ 13(వాయిస్ టుడే ప్రతినిధి.). మద్దతు ధరకుకొనుగోలు చేయకపోయినా తీవ్ర పరిణామాలు చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. 24 గంటలు దాన్యం కొనుగోలు పై మానిటరింగ్ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు హెచ్చరించారు.

సంబంధిత అధికారులతో కలిసి సూర్యాపేట మండలం ఇమాంపేట, పెన్ పహాడ్ మండల పరిధిలో పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వసతులపై ఆరా తీసి, ధాన్యం కొనుగోళ్ళ పై అక్కడి రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 295 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామని సమస్యలు లేకుండా ధాన్యం అమ్మకాలు సాఫీగా జరిగేందుకు, మద్దతు ధర కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు. ధాన్యం అమ్మకాలపై ఎక్కడైనా సమస్య వస్తే నివారించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని సమస్యలు తలెత్తితే రైతులు, నిర్వాహకులు సదరు నంబర్ ని సంప్రదించి పరిష్కారాలు పొందవచ్చని సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టినా, మద్దతు ధరకు కొనుగోలు చేయకపోయినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజన్ ముగిసే వరకు ఎలాంటి సమస్యలు రాకుండా 24 గంటలు సెక్టర్ అధికారుల పర్యవేక్షణ ఏర్పాటు చేశామని ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా కేంద్రాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా రైతులకు సేవలు అందించాలని మార్కెట్ యార్డ్ లో కి రైతులు తరలిస్తున్న ధాన్యం కూడా మిల్లర్లు, ఖరీదుదారులు మద్దతు ధర కల్పిస్తున్నారని ఎవరైనా మద్దతు ధర కల్పించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాణ్యమైన తేమశాతం తక్కువగా ఉండే ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవచ్చని రైతులకు కావలసిన అన్ని సౌలతులు కల్పిస్తున్నామన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులకు అందుబాటులో టార్పిలిన్స్ కూడా ఏర్పాటు చేశామని ఎప్పటికప్పుడు ప్రతిరోజు ధాన్యం కొనుగోలుపై మానిటరింగ్ చేస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్. లతా, డిఎస్ఓ మోహన్ బాబు, తాసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి మార్కెటింగ్ డిఎం శర్మ తదితరులు ఉన్నారు.

శివం ఐస్ క్రీమ్ పార్లర్‌ను ప్రారంభించిన నాతరి స్వామి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 2024 (వాయిస్ టుడే) : శనివారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల NH మెయిన్ రోడ్ హనుమాన్ విగ్రహం దగ్గరలోని డబుల్ బెడ్ రూమ్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన శివం ఐస్ క్రీమ్ పార్లర్‌ను ప్రారంభించిన TPCC రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి , అనంతరం యజమాని సన్వర్ జ్వాట్ ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అనీఫ్, మహ్మద్ రఫీ, బామడ్లపల్లి స్వామి, అక్కల కిష్ట స్వామి, గడికొప్పుల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీత రామచంద్ర స్వామికల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 13) ఈనెల 17, 18వ తేదీన భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక ,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరు, ప్రత్యేక వసతి తో పాటు కళ్యాణ మండపం వద్ద సెక్టార్ల ఏర్పాట్లు సోమవారం సాయంత్రం వరకు పూర్తి కావాలని, విధులకు కేటాయించిన సిబ్బంది 16వ తేదీ ఉదయం 8 గంటల వరకు వారి వారి ప్రదేశాలలో సిద్ధంగా ఉండాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శనివారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు కళ్యాణ మండపానికి నేరుగా రావడానికి భక్తులకు తెలిసేలా ముఖ్యమైన ప్రదేశాలలో ఫ్లెక్సీలు రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులు కళ్యాణమండపంలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసిన సెక్టార్లలో ప్రత్యేక అధికారులను నియమించినందున వారు ఉదయం ఎనిమిది గంటల వరకు వారి కేటాయించిన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతి సెక్టార్కు ఇద్దరు శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, అలాగే వాహనాలు పార్కింగ్ చేయడానికి వీఐపీలకు ప్రజలకు వేరువేరుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ ప్రదేశాలలో మంచినీరు, టాయిలెట్లు మెడికల్ కి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా పోలీసు, సమాచార శాఖ, మెడికల్ సంబంధించిన స్టాల్స్, హెల్ప్ డేస్కులు సంబంధించిన బ్యానర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులకు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే 25 లొకేషన్ ల నుండి నడవలేని భక్తులకు ప్రత్యేక వాలంటీర్స్ ద్వారా వీల్ చైర్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి స్నానానికి వెళ్ళినప్పుడు ఎక్కువ లోతుకి వెళ్లకుండా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, మరియు భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా మైకులు ద్వారా సమాచారం అందిస్తూ ఉండాలని అన్నారు. ఐ టి సి మరియు మిషన్ భగీరథ అలాగే స్వచ్ఛంద సంస్థల ద్వారా భక్తులకు సమయానుకూలంగా మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ క్యాంపు ల ద్వారా ఓఆర్ఎస్ పాకెట్లు, మందులు సరఫరా చేయాలని అన్నారు. గోదావరి ప్రాంతానికి వెళ్లలేని భక్తుల కొరకు తాత్కాలికంగా 200 పంపులు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ఎస్సి కి ఆదేశించారు. ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే సంబంధిత మెడికల్ సిబ్బంది వైద్య పరీక్షలు చేయడానికి కళ్యాణం జరుగు ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సును కూడా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. భక్తులు సేదాతీరడానికి ప్రత్యేకమైన కుదళ్ళలో చలువ పందిళ్ళను ఏర్పాటు చేయాలని, అక్కడ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు అందించడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. కళ్యాణ మండపం మరియు భక్తులు అధికంగా ఉన్న ప్రదేశాలలో ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా చెత్తను తొలగించాలని ఈవో గ్రామపంచాయతీకి ఆదేశించారు.అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలంలోని భక్తులు సెద తీరే ప్రాంతాలలో మరియు కళ్యాణం జరుగు ప్రదేశాలలో తప్పనిసరిగా ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఉచిత తలంబ్రాలు కౌంటర్లు 120, ప్రసాదం కౌంటర్లు 60 ఏర్పాటు చేయాలని, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సమాచారం అందించడానికి 25 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తులంతా అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణము మరియు పట్టాభిషేకము తిలకించి స్వామివారిని దర్శించుకొని కళ్యాణ తలంబ్రాలు మరియు ప్రసాదము తీసుకొని సురక్షితంగా వారి వారి ప్రాంతాలకు తిరిగి వెళ్ళడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అధికారులంతా వారి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి కళ్యాణము, పట్టాభిషేకము విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో రమాదేవి, ఆర్డిఓ దామోదర్ రావు, డి ఆర్ డి ఓ విద్యా చందన ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ తిరుమలేష్, డి ఎం హెచ్ ఓ శిరీష, ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్, ఎస్ డి సి సుమా, డి ఏ ఓ బాబురావు, తాసిల్దార్ శ్రీనివాస్, జిపిఈఓ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెంలో బిజెపి ఇంటింటా ప్రచారం

కోదాడ/నడిగూడెం, ఏప్రియల్ 13(వాయిస్ టుడే) నడిగూడెం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి సమక్షంలో రత్నవరం, బృందావనపురం గ్రామాలకు చెందిన గోలి శ్రీను, కాంపాటి శంకర్ శనివారం బిజెపిలో చేరారు.అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నీ గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని బండారు కవితా అమరేందర్ రెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దున్న సతీష్ ,ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్, బండారు శోభ రాణి , ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు , బాలకృష్ణ, నాయకులు కొండయ్య ,వీరన్న ,లక్ష్మీకాంత్, గోపీనాథ్, , పరబ్రహ్మచారి ,గోపాల్ రెడ్డి ,వినోద్ ,నాగయ్య, ఉపేందర్ ,నరసింహారావు వెంకటేశ్వర్లు ,గురవయ్య పాల్గొన్నారు.

భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రెండు లక్షలతో మెజార్టీతో గెలిపిస్తాం

– పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి పార్లమెంట్ ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్, మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

సోమేశ్వర స్వామి దేవాలయంలో సుందరకాండ హోమం కార్యక్రమం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 2024 (వాయిస్ టుడే) : శనివారం రోజున బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ పంచాయతీలోని సోమేశ్వర స్వామి ఆలయంలో సుందరకాండ హోమం నిర్వహణ కార్యక్రమానికి హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, TPCC రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల సంజీవరెడ్డి, మంతెన మల్లేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పొట్ల సురేష్, నాయకులు దామోదర్ గౌడ్, అశోక్ గౌడ్, మీడియా మిత్రులు, గ్రామంలోని యువకులు, ఆంజనేయ భక్త స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనుమతులు లేకుండా ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) ఏప్రిల్ 13: పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీ పేరుతో రుణాలు ఇస్తూ ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం దుబ్బాక పట్టణంలో ఎలాంటి అనుమతి లేకుండా ఫైనాన్స్ జీరో ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న పల్లె కృష్ణ గౌడ్ ,అనే వ్యక్తి ఇంటిపై దుబ్బాక పోలీసులు దాడి చేసి అతని వద్ద నుంచి 80,420 రూపాయల నగదు, సంతకాలతో కూడిన 50 ప్రాంసరీ నోట్లు, 100 ఖాళీ ప్రాంసరీ నోట్లు, 12 డైరీలు, నాలుగు రికార్డ్స్ ని స్వాధీనం చేసుకొని ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మనీ లింకింగ్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం నుంచి అనుమతి తహసిల్దార్ కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ పొంది అన్ని అనుమతులు పొందిన తర్వాతే ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించాలన్నారు. తీసుకుంటేనే వ్యాపారం నిర్వహించాలన్నారు ప్రతి వ్యాపారి లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహించరాదని సూచించారు ఆయన వెంట భూంపల్లి ఎస్సై రవికాంత్, ఏఎస్ఐ వాహీద్ పాషా, హెడ్ కానిస్టేబుల్ హరి సింగ్ ,ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

త్రాగునీటి కోసం తప్పని తిప్పలు

– ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మారని దుస్థితి

– మంచినీటి కోసం క్రాంతి నగర్ వాసుల ఎదురుచూపులు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని గట్టుమల్ల గ్రామ పంచాయతీ క్రాంతి నగర్ ప్రజలకు తాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు. ఈ గిరిజన గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మండల పరిధిలోని క్రాంతి నగర్ నందు గత 35 సంవత్సరాల నుండి ప్రజల నివాసం ఉంటున్నారు.నాటి నుండి నేటి వరకు గ్రామ ప్రజలు తాగునీరు సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారులు బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్న ఈ గ్రామ ప్రజల దాహాన్ని తీర్చే నాధుడే కరువయ్యాడు. లక్ష్మీదేవిపల్లి మండలం పూర్తి ఏజెన్సీ మండలం, 1/70 చట్టం అమలులో ఉన్న గిరిజనులకు తగు ప్రాధాన్యత లేకపోవడం ఆశ్చర్యం. గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ అతి దగ్గరలో ఉన్న ఈ ఏజెన్సీ గ్రామాలలో త్రాగునీటి, సాగునీటి సమస్యలు తీరడం లేదు.ఈ గ్రామం నందు సుమారు 40 కుటుంబాలు జీవిస్తున్న వారి బాగోగులను చూసే అధికారులే కరువయ్యారు. మంచినీటి కోసం గ్రామ ప్రజలు కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లి నీటిని తెచ్చుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. మానవ జీవితంలో మంచినీరు ఎంతో అవసరమైనది.అటువంటి అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణతీతం గా ఉన్నాయి. గ్రామంలో గర్భిణీలు, వికలాంగులు, వృద్ధులు సైతం తమ మంచినీటి అవసరాన్ని తీర్చుకొనుటకు కొన్ని మైళ్ళ దూరం వెళ్లాల్సి వస్తుంది. ప్రతి ఏటా వచ్చే వేసవి కాలంలో మంచినీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజల దాహదార్తిని తీర్చుటకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీగా గెలిపించండి

వైభవంగా వీరభద్ర స్వామి రథోత్సవం

మక్తల్ ఏప్రిల్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలోని యాదవ నగర్ లో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారి రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు శివయ్య, సంతోష్ ల ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు .ఉదయం నుండి వందలాదిమంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి నైవేద్యాలు సమర్పించారు .సాయంత్రం రథోత్సవాన్ని బంతిపూలతో అందంగా అలంకరించి స్వామివారి ఉత్సవమూర్తిని తేరుపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు .హరహర శంకర శంభో శంకర, వీరభద్ర నమో నమో అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవాన్ని లాగారు. వార్డు కౌన్సిలర్ ఈసరి కౌసల్య నాగప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ రథోత్సవ వేడుకల్లో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డిని అనర్డునిగా ప్రకటించాలి

జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్

దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి ఏప్రిల్ 13 మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని అనర్డునిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి. .. మచ్చ శ్రీనివాస్. అన్నారు శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ముద్దాయిగా ఉన్న అధికారి తన రిమాండ్ రిపోర్టులో మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2023 శాసనసభ ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో డబ్బుల పంపిణీ జరిగిందని వెల్లడించారు సిద్దిపేట పట్టణంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ఉద్యోగులను పరలోభాలు గురిచేసి వాళ్ళ సస్పెండ్ కు కారణం కూడా అయినటువంటి వెంకట్రాంరెడ్డి ప్రభుత్వం మీద బురదజల్లే కార్యక్రమం చేయడం సిగ్గుచేటని అన్నారు ఫోన్ టైపింగ్ వ్యవహారంలో, 106 మంది ప్రభుత్వ ఉద్యోగుల సస్పెండ్ కారణం కూడా వెంకట్రాంరెడ్డి ఇతని వల్ల ప్రజాస్వామ్యం కూలి చేయబడుతుంది కాబట్టి అతను సంపాదించిన అవినీతి సొమ్ముతో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను ప్రలోభాలకు గురిచేసి శాంతి భద్రతలకు మిగతాలు కల్పించే అవకాశం ఉంది కాబట్టి ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ఆకుల భరత్ చంద్రారెడ్డి తునికి సురేష్ ఐరన్ సాయి తేజ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్, ఏప్రిల్ వాయిస్ టుడే ప్రతినిధి: ప్రభుత్వం వెంటనే పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.గోపాలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మక్తల్ లో జరిగిన పెన్షనర్ల సంఘం సమావేశంలో ఆయన సంఘానికి సంబంధించిన లెటర్ ప్యాడ్ ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ యొక్క లెటర్ ప్యాడ్ కు ఆర్థిక సహాయం అందజేసిన, సయ్యద్ మౌలానాను అభినందించారు. అలాగే పెన్షనర్స్ అందరూ మే నెలలో ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన ఈ ఫైలింగ్ ను ఆన్లైన్లో చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వము పెన్షనర్స్ కు సంఘ భవన నిర్మాణం కొరకు 500 గజాలు కేటాయించాలని కోరారు. పెన్షనర్స్ కు చెల్లించాల్సిన నాలుగు డీఆర్లను వెంటనే చెల్లించాలని, పిఆర్సి పిట్ మెంట్ 30 శాతం చెల్లించాలని, పెన్సనర్స్ కు ఉచిత వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ ఏప్రిల్ నెలలో జన్మదినం జరుపుకుంటున్న రిటైర్డ్ ఎంప్లాయిస్ నర్సమ్మ, రతన్ పాండు రెడ్డి, వి .లింగయ్య శుభాకాంక్షలు తెలియజేసి, వారిని అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం బి. భాస్కర్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బి.గోపాలం ,కార్యదర్శి బి. భాస్కర్, అధ్యక్షుడు జి. నాగప్ప, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య , సభ్యులు విద్యావతి, సుజాత, నర్సమ్మ, మల్లికార్జున్ ,తులసప్ప ,గోవింద్ ,సయ్యద్ మౌలానా, ఆశన్న, శ్రీనివాసులు, వసంత గౌడ్, రామచందర్, ఖాదర్ బాషా, బసన్న ,ఎస్ .రాములు, నాగలింగయ్య ,మహబూబ్ అలీ ,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

దళిత వాడలో పశువుల సంత మార్చడం సరికాదు

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దళితవాడలో పశువుల సంత మార్చడం సరికాదని పశువుల సంత పెట్టడం సరికాదని కాంగ్రెస్ నాయకులు కాల్వ నరేష్ మండిపడ్డారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అడ్డుగా ఉందని పశువుల సంతను దళితవాడకు మార్చారని మండిపడ్డారు. దుబ్బాక మున్సిపల్ కమిషనర్ను బెదిరించి పశువుల సంతను పట్టణంలోని దళిత వాడకు మార్పించారని దళితులపై ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తునికి సురేష్, చంద్రారెడ్డి ,పలువురు నాయకులు ఉన్నారు.

పాలమూరు ప్రజలకు అందుబాటులో ఉంటా : ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 13: జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట్ మండలం కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తన గెలుపు కోసం కృషి చేసిన వారికి ఎప్పుడు పిలిచినా పలుకుతానని అధిక మెజారిటీతో నవాబ్ పేట మండలం నుంచి రావాలి అని కోరారు.వచ్చే మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.మండలంలోని ప్రతి నాయకుడు,కార్యకర్త ఈ నెల రోజులు కష్టపడి పనిచేసి మీ మండలం నుంచి అధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ దొండ్లపల్లి గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు డబల్ రోడ్డు. మిడ్జిల్ మండలంలో కొత్తూరు నుంచి కొత్తపల్లి వరకు డబల్ రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు.గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు.మండలంలోని హన్మసానిపల్లి గ్రామంలో పాఠశాలకు సీఎస్ఆర్ ఫౌండేషన్ కార్యకలాపాల ద్వారా తన స్నేహితునితో 7.50 లక్షలు పాఠశాల అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో ప్రతి పాఠశాలకు ఏఈ లు, ఎంపీడీవో లు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు టాయిలెట్స్ గాని, అదనపు తరగతి గదులు గాని నిర్మాణాల కోసం బడ్జెట్ అంచనా వేయడం జరుగుతుందన్నారు. వంశన్నకి మన నియోజకవర్గ తరపున 50 వేల మెజార్టీ ఇస్తానని మాట ఇచ్చానని అన్నారు. నవాబ్ పేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి ఈ మండలం నుంచి 10వేల పైగా మెజార్టీ తగ్గకుండా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర అధ్యక్షుడు శివ సేన రెడ్డి, మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య ,రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ జిల్లా అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ కాంగ్రెస్ రాజశేఖర్, దారా భాస్కర్ డీసీసీ ఉపాధ్యక్షుడు, రంగారావు మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్ అలీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి , ఖాజా మైనోద్దీన్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 20న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎప్ సెట్- నీట్ పరీక్ష నిర్వహణ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఏర్పాటు చేయాలి..!

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్..!

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 13 మేడిపల్లి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షల పోస్టర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజనీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన తెలియజేస్తూ.. భయాన్ని పోగొడుతుంది. ప్రభుత్వం ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్ ,నీట్ కోచింగ్ అందుబాటులో తీసుకురాగలనీ ,ప్రైవేట్ ,కార్పొరేట్ జూనియర్ కళాశాలలు , ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వారు ఎప్ సెట్– నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల వద్దనుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం ఎక్కడ కూడా సరిపడ వసతి సౌకర్యం కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించే మోడల్ ఎప్ సెట్ మరియు నీట్ పరీక్ష విజయవంతానికి విద్యార్థులు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఇవ్వాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్, పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అందజేసిన సిఐ అశోక్ రెడ్డి

అశ్వాపురం, ఏప్రిల్ 13:(వాయిస్ టుడే) మండలంలోని చింతిర్యాల కాలనీకి చెందిన బేతం రాము మొబైల్ ఫోను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి సిఈఐఆర్ సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోను ను చేదించారు. శనివారం సదరు వ్యక్తికి మొబైల్ ను అందజేశారు. ఫిర్యాదు చేసిన అతి తక్కువ కాలంలోనే మొబైల్ ఫోను ను తిరిగి ఇచ్చిన సిఐ అశోక్ రెడ్డికి బాధితుడు బేతం రాము కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మురళీకృష్ణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో బైక్ అదుపుతప్పి పడి హల్వాలకు చెందిన నజిముద్దీన్ మృతి

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) ఏప్రిల్ 13 ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మిరుదొడ్డిలో చోటు చేసుకుంది సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన నజిముద్దీన్ శనివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మిరుదొడ్డిలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు కాపాడే క్షతగాత్రుని వెంటనే స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పరశురాం కేస్ నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అతి వేగంగా బైకు నడపడం వల్లే ప్రమాదం చోటు చేస్తుందని స్థానికులు తెలిపారు. నజీముద్దీన్ మృతితో అల్వాలలో విషాదం నెలకొంది.

కామారెడ్డి నుండి పోటీ చేసిన కేసీఆర్ ఓడిపోయారు. ఇప్పటికీ అర్థం కావడం లేదు

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

నేను రైతు బిడ్డను, తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉన్నాను...

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా జహీరాబాద్ బారాసా అభ్యర్థి గాలి అనిల్ కుమార్

కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 13 (వాయిస్ టుడే) జహీరాబాద్ పార్లమెంటు నుండి తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని జహీరాబాద్ పార్లమెంట్ బారాసా అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు కామారెడ్డి నియోజకవర్గ కామారెడ్డి రామారెడ్డి మండల మున్సిపాలిటీలో ఏడు వీలీన గ్రామాల బారాస పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. తాను రైతు బిడ్డనని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తనను గుర్తించి కేసీఆర్ తనకు జహీరాబాద్ పార్లమెంటరీ టికెట్ ఇచ్చారని అన్నారు మే 13న కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో బారాస మెజార్టీ స్థానాలు గెలిపించుకుంటే కేంద్రంలో మన బలమేంటో తెలుస్తుందని ఆయన అన్నారు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఓటమి ఎరుగని నేత గంప గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు కాదు 420 అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం రెండు లక్షల రుణమాఫీ పెడతామని అన్నారు ఇప్పటివరకు ఆ ఊసే లేదని రైతులకు రైతుబంధు ఇప్పటివరకు ఐదు ఎకరాల లోపు వారికే వచ్చిందని అది కూడా మన ప్రభుత్వ హాయంలో ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎకరాకు 15000 ఇస్తామని చెప్పి ఇప్పుడేమో 10,000 రూపాయలు ఇస్తుందని అన్నారు తెలంగాణలో ఆరు గ్యారంటీలలో మహిళలకు ఫ్రీ బస్సు ఒకటి మాత్రమే అమలు చేసిందని, ఇప్పుడు ఆర్టీసీకి భారీగా నష్టం వాటిల్లిందని, ఆ అప్పు ఎట్లా కడుతుందో చూడాలని అన్నారు .కామారెడ్డి నుండి పోటీ చేసిన కేసీఆర్ ఎలా ఓడిపోయారు ఇప్పటివరకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమానికి కామారెడ్డి పురిటి గడ్డ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిజాంబాద్ జిల్లా చైర్పర్సన్ పార్టీ గెలుచుకుని సప్త చాటిందని, పార్టీ చందా కోసం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ఇక్కడ పట్టణంలో కూలి పని చేశారని నేను గుర్తు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ జండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపును ఇచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు బాధ్యతగా విధిగా పట్టుదలతో జహీరాబాద్ సీటును గెలుచుకోవడం మన కర్తవ్యం అన్నారు.భరోసా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గం నుండి భారత రాష్ట్ర సమితికి అధిక మెజార్టీ ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను కోరారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో కామారెడ్డి ఎంపీపీ ఆంజనేయులు కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్ తోపాటు రామారెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.